# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 20, మే 2024 16 పేజీలు


## కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ వస్తుంది : మంత్రి ఉత్తమ్

### తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరంపర కొనసాగుతోంది: పద్మావతి రెడ్డి



కోదాడ రూరల్,ప్రభాతవార్త: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నీటిపారుదుల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే చందర్ రావులు పాల్గొన్నారు.

2లో...



- జూన్ 5లోపు పనుల పూర్తికి చర్యలు
- పాఠ్యపుస్తకాలు పంపిణీకి సిద్ధం
- విద్యార్థులకు యూనిఫాం కుట్టించే పనిలో అధికారులు
- కార్పొరేట్ విద్యా పథకం అమలు
- పాఠశాలలు ప్రారంభం నాటికి పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీకి చర్యలు

# అమ్మ ఆదర్శ...

## పాఠశాలల అభివృద్ధే లక్ష్యం



ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా చర్యలు చేపడుతుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అనేక సంస్కరణలు తీసుకువచ్చి అమలు చేసింది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపునకు ఒకవైపు ప్రభుత్వము మరోవైపు అధికారులు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే బడిబాట కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి విద్యార్థులను బడిలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మధ్యలో బడి మానేసిన విద్యార్థులను గుర్తించి పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఆంగ్ల విద్యా బోధన జరుగుతుందని నిరూపిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపులో భాగంగా మన ఊరు మనబడి పథకం కింద మౌలిక సదుపాయాలను కల్పిస్తూ పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేందుకు మన ఊరు మనబడి పథకము ఎంతగానో తోడ్పడుతుంది. పాఠశాలల్లో సౌకర్యాలు వనగూరుతున్నాయి. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకొస్తున్నారు.

2లో...

## కాంగ్రెస్‌వి అన్ని మోసపూరిత వాగ్దానాలే

### మాజీ మంత్రి కేటీఆర్



భువనగిరి, ప్రభాతవార్త : కాంగ్రెస్‌వన్ని మోసపూరిత వాగ్ధానాలేనని, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం ఆయన వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.




ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడమే కాకుండా ప్రజలను మభ్య పెట్టే దోరణిని అవలంభిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ పబ్బం గడుపుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రైతులకు రూ.73వేల కోట్ల రైతు బంధు నిధులను విడుదల చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

2లో...

# పైకి ధీమా ...

## లోలోపల గుబులు

- ఓట్ల లెక్కలను తిరగేస్తున్న ప్రధాన పార్టీలు
- పోలింగ్ సరళిపై బూత్‌ల వారీగా ఆరా
- పోలింగ్ ముగిసినా టెన్షన్ మిగిలి ఉంది



భువనగిరి, ప్రభాతవార్త : కౌంటింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దిగా ప్రధాన పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్న వాతావరణం కనిపిస్తుంది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి 39 మంది పోటీ పడిన ప్రధానంగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం, కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హోరీ హోరీగా ప్రచారం నిర్వహించారు. నువ్వా .. నేనా అన్న తరహాలో కొనసాగిన ప్రచారం పోలింగ్ నాటికి కొంత అంచనాలు తలకిందులు అయినట్లు కనిపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికలను రికార్డు స్థాయిలో ఎమ్మెల్యేలు గెలుపొందినప్పటికి క్రాస్ ఓటింగ్‌తో తమకు ఏమైనా నష్టం జరుగుతుందేమోనని కొంత అలజడి కాంగ్రెస్‌లో నెలకొంది. పైకి గెలుస్తామన్నా ధీమాలో ఉన్న లోపల మాత్రం క్రాస్ ఓటింగ్ ఏ స్థాయిలో జరిగిందో అంతు చిక్కక పోతుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకింత గందరగోళానికి గురవుతున్నారు.

2వ పేజీలో...

## దేశానికి మోదీనే మరోసారి ప్రధాని

### బీజేపీ 12 ఎంపి స్థానాలు గెలుస్తోంది

### మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్



16లో...

# అమ్మ ఆదర్శ... పాఠశాలల అభివృద్ధే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు ముందస్తు చర్యలు ప్రభుత్వము చేపట్టింది. జూన్ 12 నాటికి విద్యార్థులందరికీ పాఠ్య, నోటు పుస్తకాలను, యూనిఫామ్ పంపిణీ చేసేందుకు ఇప్పటినుంచే చర్యలు తీసుకుంటున్నారు. సరిపడా పాఠ్యపుస్తకాలను అందించడంతోపాటు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫ్వామ్ పాఠశాలల పున ప్రారంభం నాటికి అందించే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు ఇదే పనిలో ఉన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ అధికారులు పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్ విద్యార్థులకు సకాలంలో అందించేందుకు కృషి చేస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జూన్ 5 నాటికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో సౌకరానయలను రానున్న 20 రోజుల్లో పూర్తి చేసేందుకు పనులు వేగవంతం చేస్తున్నారు. అధికారులు పాఠశాలల్లో కొనసాగిస్తున్న పనులను పరిశీలిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 533 అమ్మ ఆదర్శ పాఠశాలల గాను 506 పాఠశాలలను గ్రౌండ్ చేశారు. 165 పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు. మిగిలిన పాఠశాలల్లో జూన్ 12 నాటికి పనులు పూర్తి చేసేందుకు అధికారులు నిరంతరము పర్యవేక్షిస్తున్నారు. లేని పక్షంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనున్నారు. పాఠ్యపుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు చేరగా యూనిఫామ్ కుట్టించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యూనిఫాం కుట్టే పనిలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా వస్త్రాలను ఆయా జిల్లా కేంద్రాలకు పంపగా రెండు రోజులుగా మహిళలతో యూనిఫామ్ గుర్తించే పనిలో అధికారులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాకు 1,16,160 మీటర్ల వస్త్రం వచ్చింది. జిల్లాలో 904 ప్రాథతమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. వీటితోపాటు తొమ్మిది మోడల్ స్కూల్స్, 18 కేజీబీవీలు ఉన్నాయి. వీటిల్లో 54,234 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులందరికీ రెండు జతల చొప్పున యూనిఫామ్ అండజేయనున్నారు. ఇందుకుగాను జిల్లాలో 63 కేంద్రాల్లో యూనిఫామ్‌ను కుట్టిస్తున్నారు. బాలురు, బాలికలకు వేరువేరుగా కుట్టిస్తున్నారు. కేంద్రాలను అధికారులు పర్యవేక్షిస్తూ తొందరగా యూనిఫామ్ కుట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని 334 స్వయం సహాయక సంఘాల మహిళలు రెండు మూడు రోజులుగా ఇదే పనిలో ఉన్నారు. ప్రభుత్వము సూచించిన డిజైన్ ప్రకారం యూనిఫామ్ కొడుతున్నారు. ఒక్క జత యూనిఫామ్ కుట్టి నందుకు 50 రూపాయలు చెల్లిస్తారు. జిల్లాకు కేటాయించిన వస్త్రాన్ని ఆయా మండల కేంద్రాలకు చేరవేసి యూనిఫామ్ కొట్టిస్తున్నారు. ఇది ఇలా ఉండగా పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వము కార్పొరేట్ విద్యా పథకాన్ని అమలు చేస్తుంది. ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ విద్యార్థులు పదవ తరగతిలో 7 జిపిఏ ఆపైన సాధించిన వారు ఈ పథకానికి అర్హులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యను అందించేందుకు గాను కార్పొరేట్ విద్యా పథకాన్ని అమలు చేస్తున్నారు. విద్యార్థులు ఈ నెల 30లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూర్బా, ఆదర్శ, గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు రాష్ట్రంలో ఎక్కడైనా ఉచిత కార్పొరేట్ విద్యకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య సదుపాయముతో పాటు ఒక్కొక్క విద్యార్థికి ఫీజు కింద 35,000 వేల రూపాలయలు, ఖర్చుల కింద సంవత్సరానికి 3,000వేల రూపాయలు అందిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలి. ఈ నెల 30 తుది గుడువుగా నిర్ణయించారు. దఖకాస్తు ఫారాలకు జత చేయాల్సిన ధ్రువత్రాలన్నీ జత చేసి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. పదవ తరగతిలో సాధించిన జిపిఏతో పాటు రిజర్వేషన్స్ పరిగణలోకి తీసుకుంటారు. జూన్ 3న ఎంపికైనా విద్యార్థుల తొలి జాబితాను ప్రకటిస్తారు. జూన్ 6 నుండి ధ్రువత్రాలను పరిశీలిస్తారు. పేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య చదువుకునేందుకు ఇదో మంచి అవకాశం. పేద విద్యార్థులు కార్పొరేట్ విద్యా పథకాన్ని వినియోగించుకోవాలని అధికారులు కొరుతున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచేందుకు సంస్కరణలకు శ్రీకారం చుడుతూ సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని, మూతబడిన పాఠశాలలను సైతం తెరిపించి విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వము కంకణం కట్టుకుంది.

# కాంగ్రెస్‌వి అన్ని మోసపూరిత వాగ్దానాలే





మొదటి పేజీ తరువాయి

13లక్షల మంది ఆడబిడ్డలకు కేసీఆర్ కిట్లు, 12 లక్షల మందికి కళ్యాణలక్ష్మి కింద నిదులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఢిల్లీలో మోసం చేసిన మోడీ, ఇక్కడి కేడీ అని చట్టసభల్లో కడిగి పారేసే విజ్ఞానవంతులైన ఏనుగుల రాకేష్‌రెడ్డిని పట్టభద్రులు చట్టసభలకు పంపాలని ఆయన పిలుపునిచ్చారు. మరోసారి మోసపోకుండా సమిష్టితో, స్థానిక నాయకులు సమన్వయంతో నిర్వహించి రాకేష్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఓటును కీలకంగా భావించి మరో వారం రోజుల్లోనే ఎన్నికలు జరగనున్నందున అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఛాలెంజ్‌గా ఎమ్మెల్సీ ఎన్నికను





ఛాలెంజ్‌గా తీసుకుని అభ్యర్థి గెలుపుకు ప్రత్యేక దృష్టికి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్యగౌడ్, పైళ్ళ శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో పాటు జిల్లా పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్‌లు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ వస్తుంది : మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల జిరగిన పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు అత్యధిక మెజార్టీని సాధిస్తాయని, అదేవిధంగా 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అదే మెజార్టీ ఇస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయ పరంపర కొనసాగుతుందని ఆయన అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో ప్రణాళిక ఏర్పాటు చేసుకొని గ్రాడ్యుయేట్స్‌ని కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును తీన్మార్ మల్లన్నకు వేయించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ తీసుకురావడానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తున్నామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగ సంఘాలను, బార్ అసోసియేషన్ సంఘాలను, వాకర్స్ సంఘాలను, వివిధ సంఘాలను కలుపుకుంటూ ఎమ్మెల్సీ ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తీసుకొస్తామని అన్నారు.

అనంతరం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కార్‌ని ఎదిరించి నిలబడిన వ్యక్తి, కేసీఆర్ పాలనలో 116 రోజులు జైలు జీవితాన్ని వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. వీరుల్ని కన్న జిల్లా విప్లవాల జిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మల్లన్నకు అత్యధిక మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పది కాలాలపాటు చల్లంగా ఉంటుందని, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని అన్నారు. కోదాడను, హుజూర్‌నగర్‌ను ఢిల్లీ స్థాయిలో మంచి పేరు తీసుకొస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు ఈ ఎన్నికలలో తనకు ప్రత్యర్థులుగా నిలబడిన వ్యక్తులు ఒకరు భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం, 400 సీట్లు మేమే గెలుస్తాం అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ క్యాండిడేట్, తెలంగాణ రాష్ట్రంలో తుగ్లకు పరిపాలన చేసి ప్రజల, గ్రాడ్యుయేట్ జీవితాలతో చెలగాటము ఆడిన కేసీఆర్ క్యాండిడేట్, మరి ఒకరు కావున ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించినట్లయితే గ్రాడ్యుయేట్ పక్షాన ప్రశ్నించే గొంతుగా పనిచేస్తానని అన్నారు. సోనియా గాంధీ పంపించిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని, ఇప్పటికే 35 వేల ఉద్యోగాలు నింపి గ్రాడ్యుయేట్స్ పక్షాన నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సిపిఐ, సీపీఎం అభ్యర్థులతో కలిసి ఈ ఎన్నికలలో పనిచేస్తున్నామని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, తార సీతయ్య, ఎంపీపీలు మల్లెల వాణి, బ్రహ్మయ్య, చుండూరు వెంకటేశ్వరరావు, యాతాకుల జ్యోతి మధుబాబు, ఆశ శ్రీకాంత్ రెడిడ్డ, జెడ్పిటీసీలు మందలకు కృష్ణకుమారి శేషు, నల్లపాటి శ్రీనివాసరావు, కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, సిలువేరు వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, ముస్కు శ్రీనివాసరెడ్డి, కీత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పైకి ధీమా ... లోలోపల గుబులు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాత్రం మెజార్టీ తగ్గినా .. గెలుపు తమదేనని ధీమాలో ఉన్నారు. కాగా ... బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మాత్రం సామాజిక సమీకరణలతో పాటు క్రాస్ ఓటింగ్‌జరగడంతో తమదే విజయం అన్న ధీమాలో ఉండడంతో పాటు పార్టీ కార్యకర్తలకు నయా జోష్ కల్పిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయానికి దోహదపడాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదే బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన క్యామ మల్లేశం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోవడంతో ప్రముఖ పోటీలో తన విజయానికి దోహదపడతాయన్న ధీమాలో ఉన్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలో ఎక్కడ చూసినా నలుగురు గుమి కూడిన వద్ద కూడికలు, తీసివేతలోనే నిమగ్నమైనట్లు నాయకులు కనిపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి కౌంటింగ్ సమయంలో దగ్గర పడుతున్న కొద్దిగా ఏ మండలంలో ఏ స్థాయిలో తమ పార్టీ నుంచి ఏ మేరకు క్రాస్ ఓటింగ్ జరిగిందో స్థానిక నాయకుల నుంచి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ఆశలన్ని క్రాస్ ఓటింగ్‌పై ఉండడంతో పాటు మోడీ చరిష్మా కలిసి వస్తుందన్న ధీమాలో ఉన్నారు.

# నిరుద్యోగ సమస్యల పట్ల గళమెత్తే వ్యక్తులకు మద్దతు ఇవ్వండి

...శివర్ల రమేష్

చింతపల్లి,19మే,(ప్రభాతవార్త):



నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పట్ల గళమెత్తే వ్యక్తి శాసన మండలి బిజెపి అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ అన్నారు.వరంగల్, ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా చింతపల్ల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో కోఆర్డినేటర్‌ల సమావేశం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో పట్ట భద్రులను ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు హాజరై మాట్లాడుతూ శాసన మండలి బిజెపి అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రధాని నరేంద్రమోడి నాయకత్వ పక్షాన నిలిచి దేశ యువత భవిష్యత్ కోసం,భారతదేశ ప్రతిష్టను పెంచడం కోసం అవిశ్రాంతంగా పని చేసే మోడికి మద్దతు నివ్వే పట్టభద్రులుగా ఈ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల పక్షాన నిలబడి మీ డిమాండ్‌లు నెరవేర్చడం కోసం హక్కులను కాపాడడం కోసం పని చేసే గుజ్జుల ప్రేమేందర్‌కి అవకాశం ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు బిజెపికి కలిసి వచ్చాయన్నారు. మండు టెండలను సైతం లెక్క చేయకుండా కార్యకర్తలు సమిష్టి కృషితో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపుకు బాటలు వేశారని, అదే స్ఫూర్తితో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కూడా ప్రతి కార్యకర్త అభ్యర్థిగా భావించి ఓటర్లను కలిసి వారి మొదటి ప్రాధాన్యతా ఓటు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి వేసేలా అభ్యర్థించా లన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోపిడి అనిల్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు మహేష్ గౌడ్,కట్ట సైదులు,మండల కోఆర్డినేటర్స్ కుకుడపు రామకృష్ణ, గొడుగు శ్రీనివాస్, గుర్రం వెంకట రమణ, మోరా వెంకటరమణ,బజార్ మహేష్, నూనె నర్సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

....యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బేత వేంకటేష్ యాదవ్

మర్రిగూడ,19మే,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలుపు సహకరించాలని మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్ యాదవ్ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి ,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు పెట్టిన నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గుర్తించి నల్లగొండ ,ఖమ్మంవ వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకర విషయమని, దీనిలో భాగంగా ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మర్రిగూడ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకుడు సైనికుల్లా పని చేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓట్లు వేసే విధంగా సహకరించాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

మర్రిగూడ,19మే,(ప్రభాతవార్త):



మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య జీవితమంతా సమాజానికి మార్గ దర్శకంగా నిలిచారన్నారు.తనకున్న యావదాస్తిని పేదలకు పంచారని, కార్మికులు, పేదలు, మహిళల హక్కులకోసం తన జీవిత ఆశయంగా నిలిచిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకోసం అందరం కంకణబద్దులమై పయనించాలని, యువత ఆయన అడుగు జాడల్లో పయనించాలన్నారు. సమ సమాజ నిర్మాణంలో సంఘటితం కావాలని, పేద వర్గాలకోసం పోరాటం చేసిన కమ్యూనిస్టును ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య అయిల్ కృష్ణయ్య,రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత సుందరయ్య

...సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం

చండూరు/గట్టుప్పల,19మే,(ప్రభాతవార్త):

గట్టుప్పల మండల కేంద్రంలోని సిపిఎం గట్టుపల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మేడే, నేత సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.సిపిఎం నాయకులు కామ్రేడ్ ఎండి రబ్బాని పతాకావిష్కరణ చేసి ,సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు వారి హక్కుల సాధనకోసం ప్రతి పేదవాడికి కడుపునిండా తిండికోసం, కష్టజీవుల రాజ్యంకోసం ప్రజల పక్షాన పోరాటం చేసిన గొప్ప ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, నాయకులు కర్నాటి తుకారం,పెద్దగాని నరసింహ, కక్కునూరు నగేష్,పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య,ముసుకు బుచ్చిరెడ్డి, నల్లవెల్లి భిక్షం,కిన్నెర భిక్షమయ్య, దుబ్బాక శంకరయ్య, రాములు,మొద్దు గాలయ్య, కురుమూరినత అబ్బయ్య, కుండే నరసింహ, బొబ్బల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాలు వేసేందు సిద్దమైన రైతులు

...వర్షాలు పడటంతో ఆనందంతో దుక్కి తున్నుతున్న రైతులు

చండూరు రూరల్,19మే,(ప్రభాతవార్త):

చండూరు మండలంలోని అన్ని గ్రామాలలో గత పది రోజుల క్రితం వర్షం పడటంతో ఆనందం వ్యక్తం చేస్తూ విత్తనాలు వేసేందుకు సిద్ధమయ్యారు. దుక్కి దున్నడానికి వ్యవసాయ భూముల వద్ద ట్రాక్టర్లతో దున్నించుకోవడం మొదలు పెట్టారు. మళ్లీ మూడు నాలుగు రోజుల క్రితం వర్షం పడటంతో పత్తి రైతుల ఆనందానికి హద్దులు లేవు.విత్తనాలు వేసేందుకు సిద్ధమై దుక్కి దున్నడానికి ట్రాక్టర్లకోసం నిరీక్షిస్తున్నారు.రోహిణి, మృగశిర కార్తిలో పత్తి విత్తనాలు వేయడానికి వర్షం పడుతుందో లేదోనని రైతులందరూ దుక్కులు దున్నించు కుంటున్నారు. మరికొంతమంది రైతులు అచ్చులు తోలు కుంటున్నారు. ఈ వ్యవసాయం 20 సంవత్సరాల క్రితం ఎద్దుల సహాయం తో దుక్కి దున్నేవారు. ఇప్పుడు యంత్రాలు, ట్రాక్టర్‌లతో దున్నించుకుంటూ పనులు కూడా త్వరగా పూర్తి చేసుకుంటున్నారు.





# నేరాలు-దారుణాలు

## ఈతకు వెళ్లి బాలుడు మృతి

తిరుమలగిరి, మే 18, (ప్రభాతవార్త):





తిరుమలగిరి పట్టణంలో శనివారం నాడు వ్యవసాయ బాయిలో ఈతకు వెళ్లి గల్లంతయిన విద్యార్థి శ్రీకాంత్ మృతదేహం ఆదివారం తెల్లవారుజామున బాలుడి మృతదేహం లభ్యమయింది.శనివారం నాలుగు గంటల నుండి రాత్రి రాత్రి వరకు ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టారు రాత్రి వరకు ఆచూకీ తెలవక పోవడంతో రాత్రి నుండి బాయిలో బయటకు తీశారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

## తాళం వేసిన ఇండ్లల్లో చోరీ

సంస్థాన్‌నారాయణపురం, మే 19 (ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో శనివారం రాత్రి ఎల్లంకి సత్తమ్మ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి చోరీ చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న బీరువా తాళం ధ్వంసం చేసి అదులో ఉన్న రూ.25 వేల నగదును అపహరించుకెళ్లారు. అదే విధంగా పట్నం కవిత, జనిగత శ్వేత, గుండు యశోధల ఇండ్లల్లో చోరీ జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు జరుపుతున్నారు.

# డీఎస్‌పీ అభ్యర్థి దుర్గాప్రసాద్‌ను గెలిపించాలి

హాలియా, (ప్రభాతవార్త, మే 19:



వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్‌ను గెలిపించాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మామిడి సైదయ్య, జగన్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం హాలియాలో ప్రచారం నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు కేవలం నామ మాత్రమేనని, వారు పార్టీలకు, విద్యావంతులకు మధ్య బానిసలుగా , మధ్యవర్తులుగా ఉంటారు తప్ప మన సమస్యల పరిష్కారంకోసం ఏరోజూ కూడా పెద్దల సభలో చర్చించిన దాఖలాలు లేవన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలందరూ ధర్మ సమాజ్ పార్టీ బలపరిచిన దుర్గాప్రసాద్ మహారాజ్ 11వ నెంబర్‌పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అనుముల మండల కన్వీనర్ రవి మహారాజ్, నిడమనూరు కన్వీనర్ జిల్లా రమేష్ మహారాజ్, గుర్రంపోడు మండల కన్వీనర్ మహేష్ మహారాజ్, తిరుమలగిరి ఇన్‌చార్జ్ గోవర్ధన్, నాగరాజ్, రమేష్, శంకర్, కొండల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# దున్నకాలు అడ్డుకొని వంటావార్పు సామూహిక భోజనాలు

-తమకు న్యాయం చేయాలంటూ బేగంపేట బీసీ కాలనీవాసుల వేడుకోలు

-అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలంటూ డిమాండ్

రాజాపేట ప్రభాతవార్త:

తమకు సంబంధించిన స్థలాన్ని అక్రమంగా దున్నుతున్నారంటూ బీసీ కాలనీ వాసులు ఆదివారం దున్నకాలను అడ్డుకొని అట్టి స్థలంలో వంటావార్పు చేసి సామూహికంగా భోజనాలు చేశారు. రాజాపేట మండలం బేగంపేట గ్రామ పరిధిలోని బీసీ కాలనీ వాసులు ఆదివారం తమ గోడును వెలిబుచ్చారు. సుమారు 32 సంవత్సరాల క్రితం ఒరుగంటి గాలయ్య అనే వ్యక్తి ప్రభుత్వానికి దానం చేసిన భూమిలో 34 కుటుంబాల వారు ఇల్లు కట్టుకొని నివాసముంటున్నారని, మరో 20 మందిప్లాట్లు ఉన్నాయని చెప్పారు. కాగా జెల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తప్పులు తడకగా ఉన్న ధరణి ద్వారా అట్టి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. ఇండ్లను తొలగిస్తామని, ఇక్కడి నుండి వెళ్లి పోవాలంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు నివాసితులు చెబుతున్నారు. సర్వే నెంబర్ 168లో 38 గుంటల భూమిని పట్టనుండి తొలగించి న్యాయం చేయాలని బెదిరిస్తున్న శ్రీనివాస్ వ్యక్తిపై చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై లిఖితపూర్వకంగా గతంలో కలెక్టర్, తహసిల్దార్, గ్రామపంచాయతీ కార్యదర్శి, పోలీస్ స్టేషన్ ఇతర అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేయనున్నట్లు హెచ్చరించారు. ప్రాణాలు పోతేనే స్పందిస్తారా అంటూ అధికారులను హెచ్చరిస్తున్నారు.

# పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం...నా ఆశయం





-గ్రామ గ్రామాన మెగా ఉచిత వైద్య సేవ శిబిరాలు

- దుగ్యాలలో 210 మందికి ఉచిత వైద్యసేవలు,సలహాలు సూచనలు

-సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,మే19,ప్రభాతవార్త:

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారికి సేవ చేయడమే నా ఆశయం నా లక్ష్యమని సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి అన్నారు,ఆదివారం నాడు నల్లగొండ రివర్‌నిమ్స్,సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యాశిబిరంలో గ్రామంలోని యువకులు ఉత్సాహంగా పని చేయడం జరిగింది,మండలంలోని 210 మందికిపైగా ఉచితవైద్యం,పరిక్షలతో పాటు వారికి మందులను కూడా ఉచితంగా సరాపర చేసినారు,అనంతరం సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన నేను నా గ్రామంలోని ప్రజలకు వైద్యాసేవలు అందించడం నాకు చాల ఆనందంగా ఉందని ఆయన అన్నారు,గ్రామంలోని ప్రజలకు ఎలాంటి వైద్యాపరమైన సమస్యలు వచ్చినప్పుడు నా వంతుగా వారికి ఉచితంగా వైద్యా సేవలు,శస్త్ర చికిత్సలు,జనరల్ సర్జరీలు చేయడంతో పాటు వారికి సలహాలు,సూచనలు చేయడానికి సహకరిస్తానని ఆయన అన్నారు,గ్రామస్తులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు,మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు, మా స్వగ్రామంలో నెలలో రెండు రోజులు ప్రజలకు అ ందుబాటులో ఉంటూ వారికి ఉచిత సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆడెపు నర్సింహ్మా, నారబోయిన నారాయణ,యాదగిరి,శ్రీనివాస్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రేగు సిద్ధులు సాయం

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల కాకళ్ళ కరుణాకర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆదివారం రేగు సిద్ధులు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకళ్ళ ఉపేందర్, రేగు ఎల్లయ్య, శ్రీశైలం, మేక ఐలయ్య, జన్నే శీను, మల్లేశం, కనకయ్య, ఉపేందర్, గుర్రం శ్రవణ్, భరత్, రవి, ఐలయ్య, శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బియ్యం అందజేసిన నమిల కేదారి గౌడ్, నరేష్ గౌడ్‌లు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామంలో మరణించిన కాకల కర్నాకర్ కుటుంబానికి ఆదివారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడు, నరేష్ గౌడ్‌లు 50 కేజీల బియ్యం అంద జేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్, ఐలయ్య, భరత్, చింటూ, మల్లేశం, సాయి, కరుణాకర్, నవీన్, భాను, భూపాల్, మంకయ్య, ప్రశాంత్, శ్రీను, శ్రావణ్, అవినాష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలి

రాజాపేట ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజాపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్ పత్రులను కోరారు. ఆదివారం ఆయన రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న జరగబోయే ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. కష్టకాలంలో విద్యార్థులను ఆదుకున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. తనకున్న ఆస్తిని కూడా ప్రభుత్వానికి ఇచ్చిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని గుర్తు చేశారు.

# పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం

చిట్యాల రూరల్, మే 19, ప్రభాతవార్త :

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని సీపీఎం సీనియర్ నాయకుడు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్, మండల కార్యదర్శి ఆరూరి శ్రీను అన్నారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయనయ వర్ధంతిని ఆదివారం చిటానయల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. సుందరయనయ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నెల్లికంటి నర్సింహ, ఎంపీటీసీ సభ్యురాలుదేశబోయిన స్వరూప నర్సింహ, నాయ కులు వంది నరేష్, ఆరూరి శంభయ్య, సురనకంటి రాంరెడ్డి, సురనకంటి బుచ్చిరెడ్డి, పోలగోని సత్తయ్య, ఆరూరి దుర్గయ్య, ఏరుకొండ బసవయ్య, చిరగోని లింగయ్య, గోలి నర్సింహ, సైదులు తదితరులు



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కిరణ్ గౌడ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన ఐటిక్యాల ఆగయ్య మరణించడంతో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సూదగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల యల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కలకుంట్ల శ్రీకాంత్ గౌడ్, కలకుంట్ల బిక్షపతి, గజం వంశీ, ఐటికాల బాలనరసు, గడీల యల్లం, సాగర్ల బిక్షపతి, గజం సత్యనారాయణ, గుమ్మడి బాలరాజు, ఐటికాల మధు, ఐటికాల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన మెట్‌పల్లి పూర్వ పంచాయితీ సమితి మాజీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి రాజారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సంజీవరెడ్డి ఆదివారం అనారోగ్యంతో మరణించగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సిరిపూర్ గ్రామంలో సంజీవరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. కృష్ణారావు వెంట మాజీ సర్పంచులు నల్ల బాపురెడ్డి, ఆర్. భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకెట నారాయణరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం శేఖర్‌రెడ్డి, సోమ నాగార్జున రెడ్డి, గడ్డం శ్రీధర్‌రెడ్డి, ఎల్లాల నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడి ఇద్దయ్యను పరామర్శించిన దైద రవీందర్

కట్టంగూర్, మే 19,ప్రభాతవార్త



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్న సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి ఇద్దయ్యను రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఈమేరకు ఆదివారం ఆయన పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరితో కలిసి మేడి ఇద్దయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా మేడి ఇద్దయ్యకు ప్రమాదం జరిగిన రోజున దైద రవీందర్ అటుగా వెళ్తుండగా తన కారును ఆపి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన విషయం విదితమే. ఇద్దయ్యను పరామర్శించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పందెనపల్లి మాజీ రెఫరెండ్ సర్పంచి గద్దపాటి దానయ్య, నర్సింగ్ దుర్గయ్యగౌడ్, అంతటి గోపాల్‌గౌడ్,అంతటి శ్రీనివాస్, మేడి విజయ్, సతీష్, యూసూఫ్, నక్షత్ తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పదస్థితిలో మృతదేహం లభ్యం

సందర్శించిన డిఎస్‌పి శివరాంరెడ్డి



**కట్టంగూర్, మే 19,ప్రభాతవార్త** అనుమానాస్పదస్థితిలో శవం లభ్యమైన సంఘటన హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని చెట్లవారిపురంనకు చెందిన కొల్లూరి రాజవర్ధన్(35) శనివారం ఉదయం విజయవాడ నుంచి హైద్రాబాద్‌కు గూడ్స్ వాహనంలో ఇంటి సామాన్ల లోడ్‌ను తీసుకువెళ్లాడు. సామాన్లు దిగుమతి చేసిన అనంతరం విజయవాడకు తిరిగు ప్రయాణం అయ్యాడు. శనివారం రాత్రి మండలంలోని ఎరసానిగూడెం స్టేజి వద్ద మృతిచెంది ఉండటాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కాగా ఎవరో ఇతన్ని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి రోడ్డుపక్కన పడవేసి ఉన్నారు. ఇతని కాళ్లను తాళ్లతో కట్టిపడవేసి ఉన్నారు. సంఘటనాస్థలాన్ని నల్లగొండ డిఎస్‌పి కె.శివరాంరెడ్డి సందర్శించి వివరాలను సేకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీను తెలిపారు.

## కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం

**చిట్యాల, మే 19, ప్రభాతవార్త** :చిట్యాల పట్టణ శివారులోగల శ్రీ బాల నరసింహాస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కరపత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈనెల 23 గురువారం రోజున స్వామి వారి తిరుకల్యాణం అచ్చంగా వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ కాకులారపు బొర్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, జడల చిన్న మల్లయ్యయాదవ్, కౌన్సిలర్లు బెల్లీ సత్తయ్య, రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల పరమేష్, పందిరి రమేష్, సాగర్ల గోవర్ధన్,రేముడాల మధు, బొబ్బిలి రాంరెడ్డి, జగిని బిక్షంరెడ్డి,కుక్కల మొహన్ ఉన్నారు.



## ఘనంగా పుచ్చలపల్లి సందరయ్య 39వ వర్ధంతి

హాలియా, ప్రభాతవార్త, మే 19:

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని హాలియా ప్రజా సంఘాల అధ్వర్యంలో అదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుకూన్‌రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ అనగారిన వర్గాల ప్రజలకోసం అనేక పోరాటీలు, ఉద్యమాలు చేసి, పేదలకు ఎన్నో భూములను దానం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని , అప్పట్లోనే పార్లమెంట్ సభ్యులుగా ఉండి సైకిల్‌పై పార్లమెంట్‌కి వెళ్లిన ప్రజల గొంతుక సుందరయ్య అని కొనియాడారు. నేటి యువతకు అదర్శమైనవ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనమ్మ, సీఐటీయు నాయకులు షేక్ బషీర్; సీపనీఎం మండల కమిటీ సభ్యులు రెబెల్లి వెంకటేశం, భవన నిర్మాణ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యాక్షులు వెంకటయ్య, షేక్ ఖాసీం, కోరేరమేష్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణను పరామర్శించిన సంజయ్‌దాస్‌గౌడ్

చిట్యాలరూరల్, మే 19, ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన బూరుగు సత్యనారాయణగౌడ్ తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడి నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు, బీజేపీ జిల్లా నాయకుడు కూనురు సంజయ్‌దాస్‌గౌడ్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేలు నగదును ఆర్థిక సహాయంను అందజేశారు. పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్నగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్, ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ సభ్యులు పురం ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేశం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఇటిక్యాల ఆగయ్య మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇటిక్యాల రాజుకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు శ్యాగ బాలరాజు, ఆలేటి శ్రీశైలం, నాగాయపల్లి వెంకటేశం, గడిపే సత్యనారాయణ, గడిపే రామచందర్, ఇటికాల కిష్టయ్య, సాగరాములు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## వైభవంగా ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్, మే 19,ప్రభాతవార్త



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కట్టంగూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలయంలో 23వ ఏకాదశి శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి మహాయజ్ఞ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం ఏడాది పాటు ఆలయంలో ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంకల్పించిన విషయం విదితమే. ఈ మహాయజ్ఞాన్ని పురస్కరించుకొని తొలుత ఆలయంలోని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకనకదుర్గ అమ్మవారు, శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఉత్సవ విగ్రహాలు, శివలింగాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ, వారి తనయుడు పంచాంగ కర్త రామడుగు అశ్విన్‌కార్తీక్ శర్మల ఆధ్వర్యంలో యాగకృతువును జరిపించారు. ఈకార్యక్రమంలో తాడిశెట్టి గీతావాణి, కంచర్ల రజిని, ఇల్లెందుల మణెమ్మ, బండారు నాగమ్మ,గుండు రూప,ఇల్లెందుల రాజ్యం,కాపుగంటి రాజ్యం,బండారు అరుణ్‌కుమార్, ఒరుగంటి రమేష్,కోమటి భాస్కర్, ఇల్లందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి కామ్రేడ్ సుందరయ్య

కట్టంగూర్, మే 19,ప్రభాతవార్త



పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పేర్కొన్నారు. ఆదివారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా కట్టంగూర్ మండలకేంద్రంలోని ఎన్ఆర్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంజర్ల సైదులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అన్నారు. మార్క్సిస్టు సైద్ధాంతిక భావాజాలం గల నేతగా ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. సుందరయ్య జీవితం ఆదర్శవంతమైనదనీ ఈ తరం నేతలు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలనీ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడుతూ ప్రజలతో ఉండి వాటిని ఎండ గడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పిఎన్ఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాద సైదులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కట్ట బక్కాయ్య, జాల రమేష్, ముస్కు రవీందర్, సైదులు, నర్సింహా,వేముల వెంకన్న,చిలుకూరి సైదులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్: చిట్యాల రూరల్ 5

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల రూరల్, మే 19, ప్రభాతవార్త** : చిటానయల మండలం నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1991 పదవ తరగతి బ్యాచ్‌కు చకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దూర ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులు ఒక దగ్గర చేరి ఆప్యాయంగా పలుకరించుకుని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ చిన్ననాటి సంఘటనలను ఒకరికొకరు పంచుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుఉ చేసుకున్నారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన పలువురు ఉపాధ్యాయులను సన్మానించి, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మిర్యాల నరేందర్, కల్లూరి శ్రీనివాసులు, వెల్లం వెంకటరెడ్డి, గుండె తిరుమల్, దుబ్బాక గోపాల్ రెడ్డి, పద్మ, వసంత, వినోద్, హేమలత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం చివరి గింజ వరకు వేగవంతంగా కొనుగోలు చేయాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:
బోయినిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలంలో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్లు వెంటనే కొనుగోలు పూర్తి చేయాలని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 2 రుణమాఫీ చేస్తానని చెప్పడం, వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇస్తానని చెప్పారు. రైతులకు, కౌలు రైతులకు ఇస్తానన్న రూ. 15వేలు రైతు భరోసా కూడా వెంటనే అమలు చేయాలని బిజెపి పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని పేర్కొన్నారు. లేదంటే రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి



నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమిరిశెట్టి గంగయ్య, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బొంగోని అశోక్ గౌడ్, బిజెపి నాయకులు కళ్యాణం అనిల్, అన్నేమల్ల మోహన్ బాబు, బోటుకు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతాజ్ఞాన యజ్ఞ ముగింపు ఉత్సవం



కోరుట్ల, ప్రభాతవార్త:
పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో ఈ నెల 1వ తేదీ నుండి గీతా సత్సంగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీలమంతుల ఛత్రపతి 76వ గీతా జ్ఞాన యజ్ఞ సమాపనోత్సవాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జగిత్యాల జిల్లా సంఘాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్ వక్తగా ఉభయ తెలుగు రాష్ట్రాల అఖిలాంధ్ర సాధుపరిషత్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వరానంద స్వామి విచ్చేశారు. డాక్టర్ భీమనాతిని శంకర్ మాట్లాడుతూ శ్రీమద్భగవద్గీత సకల మానవాలికి శ్రీ క్రిష్ణ భగవానుడు అందించిన మహత్తర గ్రంథం అని ప్రపంచలో లిపి ఉన్న సుమారు 250 భాషలలోకి అనువదించిన ఏకైక గ్రంథం భగవద్గీగ అని అన్నారు. దీని అధ్యాయనం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. హిందూధర్మ పరిరక్షణలో భగవద్గీతకు అత్యంత ప్రాముఖ్యత ఉన్నదని, ధార్మిక మార్గదర్శకత్వం చూపిస్తుందని గీతాలోని సందేశాలు ధర్మం, కర్మ, భక్తి, జ్ఞానం వంటి అంశాలపై ఉన్నటువంటి సారాంశం, సిద్ధాంతాలు హిందూ ధర్మానికి ఒక ధార్మిక మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని అన్నారు. అనంతరం పద్దెనిమిది రోజులుగా భగవద్గీత జ్ఞాన యజ్ఞం చేసిన ఛత్రపతిని ఘనంగా సన్మానించారు. గీతా పఠనం, భగవన్నామ సంకీర్తనలతో ప్రాంగణం మారు మ్రోగింది. సుమారు 500 మందికి నిర్వాహకులు ప్రశంస పత్రాలు అందజేశారు. 2000 మందికి నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాసత్సంగ్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, ఆధ్యాత్మిక సామాజిక వేత్త మంచాల జగన్, త్రిశక్తి దేవాలయం అధ్యక్షులు కట్కం గణేష్, గౌరవాధ్యక్షులు కట్ట నార్శాయణ, అడ్వాల ప్రభాకర్, కోటగిరి పరమేశ్వర్, జనార్ధన్, భూమానందం, పవన్, సత్యనారాయణ, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

- బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జ్ డా. చెన్నమనేని వికాస్

మేడిపల్లి, ప్రభాతవార్త:
రైతు సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కట్లకుంట్ల గ్రామంలో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆరుగాలం పండించిన పంట వర్షానికి తడిచి ముద్దాయ్యిందన్నారు. వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని మ్యాచర్ వచ్చి రోజులు గడుస్తున్న కొనుగోలు చేయడం లేదని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. తరుగు పేరుతో కోతలు పెడుతూ, రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతు భరోసా క్వింటాల్‌కు రూ. 500 బోనస్, 2 లక్షల రుణామాఫీ అని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ వైఫల్యం అని అన్నారు. ప్రభుత్వం



వెంటనే రైతులను ఆదుకోకపోతే పార్టీ కార్యకర్తలు, నాయకులతో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వరిధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, దశరథరెడ్డి, ఎస్ఎన్ రెడ్డి, మండల బీజేపీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకుడు పెద్ది మల్లారెడ్డి లు డిమాండ్ చేశారు. మండలంలో వివిధ గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని బిజెపి నేతలు పరిశీలించి అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో ఆదిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వరి ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతు మద్దతు ధరకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. సిఎం కి ఓట్ల మీద ఉన్న పట్టింపు రైతుల పట్ల లేకపోవడం బాధకరమని అన్నారు. అంతేకాకుండా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, మహిళల అకౌంట్ లోకి 2500 రూపాయలను జమ చేయాలని, లేనట్లయితే రైతులు, మహిళలతో కలిసి ఉద్యమాలు చేపట్టవలసి వస్తుందని వారు హెచ్చరించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి... చికిత్స పొందుతూ మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:
రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన కమలాపూర్ మండలంలో చోటుచేసుకుంది. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన నాగపూరి మధు కుమార్(38) గత నెల 24 వ తేదిన మర్రిపల్లి గూడెంలో బోనాల పండుగకు వెళ్ళి తిరిగి ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా ట్రాక్టర్ ను నడపడం ద్వారా బైక్ ను ఢీకొట్టింది. దీంతో మధు కుమార్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం హన్మకొండ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా మెరుగైనా చికిత్స కోసం అక్కడి నుండే హైదరాబాద్ కు తీసుకెళ్ళారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కొడుకు, కూతురు కలరు.



## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:
ఆదివారం ఉదయం జమ్మికుంట – బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ల మధ్యన గుర్తు తెలియని వ్యక్తి (40) ఏదో గుర్తు తెలియని ఎగువ రైలు కింద పడి మృతి చెందాడు. మృతుని ఒంటి పైన నలుపు రంగు నైట్ ప్యాంటు, నీలి వర్ణం ఫుల్ షర్ట్ ఉందని తెలిపారు. ఎడమ చేయి దండ రెక్క కింద ఒక పుట్టుమచ్చ కలదు. నలుపు రంగు వెంట్రుకలు, పిల్లి గడ్డం కలిగి ఉన్నాడు. చామన ఛాయ దేహం కలదు, ఇతని వద్ద అడ్రస్ ఆధారాలు ఏమి లేవని, మంచిర్యాల ఎస్ఐ ఉత్తర్వు ప్రకారం ఈ కేసును హెడ్ కానిస్టేబుల్ కెంసారం సంపత్ మంచిర్యాల దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచినట్లు, ఆచూకీ తెలిపిన వారు ఈ ఫోన్ నెంబర్లకు 8328512176, 9490871784 సమాచారం అందించాలని తెలిపారు.



## గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలల్లో దరఖాస్తులకు ఆహ్వానం

-- అంబాల ప్రభు

జమ్మికుంట, ప్రభాత వార్త:
గిరిజన గురుకుల సొసైటీ ఆధ్వర్యంలోని మహిళల ఫైన్ ఆర్ట్స్ అకాడమీ (సిరిసిల్ల) లో బిఏ ఆనర్స్ ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియల్ డిజైన్, ఫోటోగ్రఫీ డిజిటల్ ఇమేజింగ్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినులు ఈనెల 10 నుంచి 30 వరకు సిరిసిల్ల కళాశాలలో దరఖాస్తులు అందజేయవచ్చునని అన్నారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం సంవత్సరానికి లక్షల రూపాయల ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం, మౌళిక సదుపాయాలు, కాలేజీ యూనిఫాం, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## పరామర్శ

మేడిపల్లి, ప్రభాతవార్త:
మండల కేంద్రంలో జొనకంటి వేణుగోపాల్ అల్లుడు సృజన్ మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ ఆదివారం పరామర్శించారు. సృజన్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

*చిట్యాల రూరల్, మే 19 ప్రభాతవార్త :*

పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు దోహదపడతాయని నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గ్రంథాలయం, సమాచారం కేంద్రం ఆధ్వర్యంలో 24 రోజులుగా విద్యార్థుల కోసం నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులను చదివే విధంగా ప్రోత్సహించాలని, నైతిక విలువలు కథలు చెప్పడం, చెప్పించడం,చిత్ర లేఖనం, లూసిడ చేతిరాత, తెలుగు, ఇంగ్లీష్, గణితం వంటి అంశాలపై పట్టు సాధించేలా 96 మంది శిక్షణ పొందారు. ముగింపు కార్యక్రమానికి డీఎస్పి ముఖ్య అతిధిగా హాజరై ఆయా అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కథల పుస్తకాలు, పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందజేసి మాట్లాడారు. నాటి సాయుధ పోరాట గడ్డపై 19 ఏళ్ల క్రితం గుండ్రాంపల్లిలో పలువురు యువకులు స్వచ్ఛందంగా గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ గ్రంథాలయం స్ఫూర్తితో ఉభయ రాష్ట్రాల్లోని పలు గ్రామాల్లో గ్రంథాయాలు ప్రారంభం కావడానికి దారి చూపిందన్నారు. పాఠకులకు అందించే సేవలు బాగున్నాయని ప్రశంసించారు. ప్రతియేటా నిర్వహించే వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం మన



గ్రంథాలయంనమనకానుక అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన అచ్చిన లింగస్వామి కూతురు మహిత జన్మదినాన్ని పురస్కరించుకుని రూ.1000 గ్రంథాలయ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్‌కు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు గాదె వినోద్‌రెడ్డి, గ్రామస్థులు దుబ్బ కుమార స్వామి, గ్రంథాలయ వ్యవస్థాపక సభ్యులు వెల్లంకి లక్ష్మణాచారి, అంజయ్య, పంతంగి శ్రీకాంత్, గ్రంథపాలకుడు గోపగోని శ్రీనివాస్, నమునమల ఆనంద్, బొడిగె అంజయ్య, నమ్ముల కిరణ్, బడే రవి, బూరుగు గోపికృష్ణ, బొడిగె స్ఫూర్తి, కీర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, మే 19, ప్రభాతవార్త :*



కేతేపల్లి మండలం ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన మారగోని లక్ష్మమ్మ, నకిరేకంటి శంకరయ్యలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నిరంతరం పనిచేసేది కమ్యూనిస్టులే : తుమ్మల



*చిట్యాలరూరల్, మే 19, ప్రభాతవార్త*

పదవులున్నా, లేకపోయినా ప్రజా సమస్యల సాధనకోసం నిరంతరం పనిచేసేది కమ్యూనిస్టులే అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మండలంలోని చిన్నకాపర్తిలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఆపార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆవేదనవ్యక్తం చేశారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా రోజుకు పన్నెండు గంటల పని కల్పించే చర్యలు చేపట్టారని విమర్శించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి, సామాన్య ప్రజలను ప్రభుత్వాలు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అంతకుముందు గ్రామంలో మహిళల కోలాటం నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించారు. తుమ్మల వీరారెడ్డితో కలిసి మాజీ జడ్పీటీసీ పామనగుళ్ళ అచ్చాలు ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, గ్రామశాఖ కార్యదర్శి కోనేటి రాములు,లోడే విష్ణుమూర్తి,ఆవుల మల్లయ్య, రూపని ఇద్దయ్య, హన్మయ్య, లింగయ్య, భిక్షం, నర్సింహా, యాదయ్య, వెంకటేశ్వర్లు, విజయ, మల్లమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

*నార్కట్‌పల్లి, మే 19 ప్రభాతవార్త*



సిపిఎం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి మండల సిపిఎం ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సిఐటియు ఉపాధ్యక్షులు చింతపల్లి బయ్యన్న, మండల కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, జాల యాదమ్మ, వార్డు సభ్యులు అర్ధం శ్రీనివాస్, హమాలీ సంఘం బోడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి బలౌతున్న మూగ జీవాలు

### మనుషులకు కూడా తప్పవేమో పాట్లు

*నార్కట్‌పల్లి, మే 19 ప్రభాతవార్త*

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బర్లు, మేకలు విద్యుదాఘాతానికి గురై మృతి చెందుతున్నాయి , రాను రాను మనుషులు కూడా మృతి చెందే పరిస్థితి ఎర్పడుతుందేమోనని శాపల్లి గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.వివరాలలోకి వెళ్ళగా గ్రామంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఎంతో ప్రమాదకరంగా మారిందని, అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం గ్రామంలోని కాసర్ల శ్రీనివాస్ రెడ్డికి చెందిన మేక ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృతి చెందింది.చెట్టూ కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా మూగజీవాలే కాదు ముమ్ముందు మనుషలకు కూడా



ప్రమాదకరంగా మారుతుందని, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## బీజేపీ మండల కోశాధికారిగా కట్టుకోజు ఉపేంద్రచారి

**కేతేపల్లి, మే 19, ప్రభాతవార్త :** కేతెపల్లి మండల కేంద్రంలో కేతెపల్లి బీజేపీ మండల కోశాధికారి చెరుకుపల్లి గ్రామానికి చెందిన కట్టుకోజు ఉపేంద్రచారి మండల అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ నియమించారు. ఈకార్య క్రమంలో పులుసు రాజు, చిన్న భాస్కర్, నాగరాజు, లింగాల చిరంజీవి, విరబోయిన లింగస్వామి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి



**చిట్యాల రూరల్, మే 19 ప్రభాతవార్త :** రానున్న వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి యువత భవిత, దేశ ప్రతిష్టను పెంచేలా అవిశ్రాంతంగా పని చేస్తోందని అన్నారు. శాసన మండలిలో నిరుద్యోగుల పక్షాన గళం వినిపంచి, సమసనయల పరిష్కారానికి కృషి చేసేందుకు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు.

## కల్లుగీత కార్మికుడికి తీవ్ర గాయాలు

*చిట్యాలరూరల్, మే 19, ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన బూరుగు సత్యనారాయణ గౌడ్ ఆదివారం తాటిముంజలు కోసేందుకుగానూ తాటి చెట్టుపైకి ఎక్కాడు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారి కింద పడ్డాడు. దీంతో అతని కాలు విరిగిపోగా చేతికి తీవ్ర గాయమయ్యింది. వెంటనే గుర్తించిన స్థానికులు గాయపడిన సత్యనారాయణగౌడ్ ను వైద్య చికిత్స నిమిత్తం నార్కట్ పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు.

## మున్సిపల్ కార్మికురాలికి ఆర్థిక సాయం

**చిట్యాల,మే 18,ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీలో పనిచేస్తూ ఇటీవల తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడి కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న కార్మికురాలు జిట్టా మణెమ్మను ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ పరామర్శించారు. మణెమ్మ కుటుంబ సభ్యులకు సంజయ్‌దాస్‌గౌడ్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యులు పల్లె వెంకన్నగౌడ్, చికిలంమెట్ల అశోక్, పురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో మెజార్టీ ఓట్లతో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి





## నల్లగొండ, ఖమ్మం జిల్లాలలో ఎంపి స్థానాలలో క్లీన్ స్వీప్ చేస్తాం

### ఆరు రోజులు కష్టపడి మెజార్టీ తెచ్చి బహుమతి ఇవ్వాలి

### పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ మే 19 ప్రభాతవార్త :** ఈనెల 27న జరిగే ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మెజార్టీ ఓట్లు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు వేసి భా రీ మెజార్టీతో గెలిపించాలని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యం ఇందిరాభవన్‌లో పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రత్యర్థి, గత ఎమ్మెల్యే ఎన్నో ఇబ్బందులు పెట్టినా అరాచకాలు చేసినా అధైర్యపడకుండా కష్టపడి పని చేసి 2024 ఎమ్మెల్యే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించిన కార్యకర్తలకు మరోసారి ఈ ఎన్నికలలో కష్టపడి తీన్మార్ మల్లన్న కు మెజార్టీ గెలుపుతో తనకు బహుమతి ఇవ్వాలని అన్నారు. మొన్న జరిగిన ఎంపి ఎన్నికలలో నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఎంపి స్థానాల ను మెజార్టీ ఓట్లతో క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు జోస్య ం చెప్పారు. పార్టీ సభ్యత్వం విషయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని తెలంగాణలో మొదటి స్థానంలో ఉంచినట్లుగా ఎమ్మెల్సీ ఎన్నికలలో సైతం ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న, చేయబోతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు సాధించేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్తగా పిసిసి ఉపాధ్య క్షులు జగదీశ్వర్‌రావును నియమి స్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ బాధ్యులు సమన్వయంతో పనిచేసి ఏదైనా సమస్య ఉంటే సమన్వయకర్తను సంప్రదించాలని ఆయన తన క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడు తూ బ్యాలట్ పేపర్‌లో 2వ వరుసలో ఉన్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటుగా 1 అంకె వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఈ ఎమ్మె ల్సీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గెలవలేదని, ఈసారి భారీ మెజార్టీతో గెలవడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త చేయి చేయి కలిపి కృషి చేయా లన్నారు. 2014 ఎన్నికలలో లీటర్ పెట్రోల్ రూ.60లు ఉంటే నేడు బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలనలో అది రూ.110లకు చేరిందని, బిజెపి యువతకు ఏం చేసిం దో చెప్పి ఓట్లడగాలని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరో గుర్తు పడతారా అని ప్రశ్ నించారు. ఎంపి ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు కావడం ఖయమ న్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు, మహిళలకు, రైతులకు ఇచ్చిన హామీలే కాకుండా ఇటీవల రాహుల్ గాంధీ ప్రకటించిన పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తానని అన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో భారీ మెజార్టీతో గెలిపిస్తానని ప్రకటిస్తూ కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞ తలు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రావు, సూర్యాపేట, నల్లగొండ డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, శంకర్‌నాయక్, నాయకులు చక్కెర వీరారెడ్డి, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, కోణతం వెంకటరెడ్డి, యరగాని నాగన్నగౌడ్, పెండెం శ్రీనివాస్‌గౌడ్, గూడెపు శ్రీనివాస్, మోతీలాల్‌నాయక్, గోపాల్‌నాయక్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, గెల్లి రవి, కుక్కడపు మహేష్‌గౌడ్, గల్లా వెంకటేశ్వర్లు, పార్వతి కొండనాయక్, బారు సు బ్బారావు, మంజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శ్రీలక్ష్మినర్సింహాస్వామి తిరు కల్యాణోత్సవాలు



**మఠంపల్లి మే 19 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినర్సింహాస్వామి కల్యాణోత్సవాలలో భాగంగా సోమవారం అర్చకులు అధ్యయనోత్స వాల పూజా కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మినర్సింహాస్వామి దేవాలయానికి



## తాగునీటి కూలర్ బహుకరణ

**మఠంపల్లి మే 19 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినర్సింహాస్వామి దేవాలయానికి విచ్చేసే భక్తులకు చల్లటి మంచినీరు అందించేందుకు వీలుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా హుజూర్‌నగర్‌శాఖ వారి ఆధ్వర్యంలో రూ.50వేలు విలువచేసే మంచినీటి కూలర్‌ను ఆదివారం ఆలయ పాలకవర్గం వారికి హుజూర్‌నగర్ శాఖ మేనేజర్ బాలకృష్ణ, రీజనల్ బ్రాంచ్ ఖమ్మం

## రోడ్డు ప్రమాదంలో 8మందికి తీవ్రగాయాలు



**మిర్యాలగూడ, మే 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణ పరిధిలోని నందిపాడ్ బైపాస్ రోడ్డులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 8మందికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పట్టణ టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా ముసాయిపేట మండలం చెట్లతిమ్మాయిపల్లి, తుర్కపల్లి మండలం సంగ్యాతండాకు చెందిన పలు కుటుంబ సభ్యులతో కలిసి టాటా ఏసి వాహనంలో దామరచర్ల మండలం కల్లేపల్లి మైసమ్మ దేవాలయంలో దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో నందిపాడ్ వద్దకు రాగానే వెనుక నుండి కంటినర్ లారీ టాటా ఎసిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మేగావత్ నగేష్, అనిల్, బోజ్యా, జమున, అశీరా, భూక్యా పూర్ణ, అనూష, లకవత్ చరణ్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

## యశ్వంత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి: ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి



**మిర్యాలగూడ, మే 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఆత్మ హత్యకు కారణమైన తక్కెళ్లపాడ్ గ్రామానికి దేశబోయిన యశ్వంత్‌ను చట్టప రంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి డిమాం డ్ చేశారు. మండలంలోని ఉట్లపల్లిలో ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దళిత మైనర్ బాలిక ఇంట్లో అక్రమంగా జొరబడి కొట్టి హింసించిన యువకునిపై చర్యలు తీసుకోవాలన్నారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆమె వెంట సీనియర్ నాయకురాలు గాదె పద్మ, మండల కార్యదర్శి హుస్సేన్, కౌసల్య, పాగొట్టి పూలమ్మ లున్నారు.

## సంక్షిప్త పదాన్ని టీఎస్ బదులుగా టీజీగా మార్చు

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** ఉతెలంగాణ సంక్షిప్త పదాన్ని టిఎస్ బదులుగా టీజీగా మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వులు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టీజీగా ఉండాలని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, అటానమస్ విభాగాలన్నీ దీనిని పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలను వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇది తక్షణమే అమల్లోకి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ వరంగ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుందన్నారు. వెబ్ సైట్లతోపాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, ఆన్లైన్ ప్లాట్ ఫామ్‌లలో, రిపోర్టుల్లో ఇకపైన టీజీ పదాన్నే(అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం టీజీ అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టమెంట్ల కార్యదర్శులు, హెచ్ఓడీలు పర్యవేక్షించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో టీఎస్‌కు బదులు టీజీగా మార్చి ఈనెల 26వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని శాఖల అధికారులను ఆదేశించారు.

## యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి



**ఆలేరు ప్రభాతవార్త:** యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో బహదూర్ పేట బైపాస్‌లో నూతన శ్రీ రాఘవేంద్ర ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం రాఘవేంద్ర యజమానులు చిక్క శ్రవణ్, కడకంచి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మావద్ద బిర్యానీ, అన్ని రకముల టిఫిన్‌లు రుచికరమైన నాణ్యతమైన తిను బండారాలు లభించునని, కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య, ఉప్పలయ్య, పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాజ్, ముద్దికొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

<u>మునగాల ప్రభాతవార్త:</u>

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సీపీఎం పార్టీ మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం మండల కార్యదర్శి చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, మండల వెంకటాద్రి, కృష్ణారెడ్డి, ఉపేందర్, రామ కృష్ణారెడ్డి, గురవయ్య, పిచ్చయ్య, వెంకట కోటమ్మ, డివైఎఫ్ఐ నాయకులు గడ్డం వినోద్, శాంతి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. మల్టిపుల్ కౌన్సిలర్ చైర్మన్ తీగల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అంతార్జతీయ డైరెక్టర్, గ్యాట్ ఏరియా లీడర్ రుమాళ్ల సునిల్ కుమార్,



320జీ జిల్లా గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి నాయకత్వంలో అట్టహాసంగా కరీంనగర్ సీటిలో నిర్వహించిన మల్టిపుల్ కాన్ఫరెన్స్‌లో చైర్మన్ లయన్ మినేష్ నారాయణ్ టాండన్, నిర్వహణ కమిటీ సభ్యులుగా ఎన్.వి. రావు, ఎస్.కోదండరామ్, మల్టిపుల్ కౌన్సిల్ బాధ్యులు, వివిధ జిల్లాల డీజీ టీమ్, పిడీజీల్లు, 1200 మంది డెలిగేట్లు చురుకుగా పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో సుందరయ్య ప్రముఖుడు

<u>నడిగూడెం,మే19,ప్రభాతవార్త :</u>



స్థానిక సీపీయం పార్టీ కార్యాలయంలో ఆదివారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దక్షణ భారత కమ్యూనిస్టు నిర్మాత సుందరయ్య అని అన్నారు. ఆధునిక రాజకీయాల్లో విలువలు పాటించిన వ్యక్తి అని అన్నారు. నిరాడంబర జీవితాన్ని గడిపారని ఆయన జీవితం అందరికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీపీయం నాయకులు కొరట్ల శ్రీనివాస్, ఏనుగుల వీరాంజనేయులు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, మామిడి వీరబాబు, మండవ నర్సయ్య, కాసాని మధు, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువుల వాడకంతోనే అధిక లాభాలు



<u>చౌటుప్పల్, మే 19 ప్రభాతవార్త</u>

సేంద్రీయ ఎరువుల వాడకం, బిటి పత్తి విత్తనాల వాడకంతోనే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందవచ్చని బిస్ఎస్ఎఫ్ వ్యవసాయ నిపుణుడు డా॥పురుషోత్తంశర్మ అన్నిరు. భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్‌లో బిటి పత్తి విత్తనాల వాడకం, సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఫోరం చైర్మన్ బసవరాజు శ్రీనివాస్‌లు మాట్లాతడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే అంశాలపై రైతులు సంపూర్ణ అవగాహనతో వ్యవసాయ సాగు చేయాలన్నారు. భూసార పరీక్షలు, తక్కువ మోతాదులో రసాయన ఎరువుల వాడకం తదితర వ ్యవసాయ నిఫునుల సూచనల మేరకు వ్యవసాయ సాగు చేయడం లాభదాయకమన్నారు. సేంద్రీయ వ్యవసాయ సాగు చేయాలన్న ల్యోంతో రైతుల్లో అవగాహన కల్పించే విధంగా తమ ఫోరం ముందుకు సాగుతుందన్నారు. రైతులు స్వచ్ఛంద సంస్థలు వ్యవసాయ సాగుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ సాగు చేయడం లాభదాయకమన్నారు. ఈ సందర ్భంగా మున్సిపల్ చైర్మన్ రాజును ఘనంగా సత్కరించారు. భారత్ సహకార సేవా ఫోరం ప్రిసిడింగ్ కౌన్సిల్ సభ్యులు బొబ్బిళ్ల మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ఎఫ్ పిసిఎం పవన్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చ్నెనగోని అంజయ్యగౌడ్, బద్దం పాండురెడ్డి, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, సుధాకర్‌శర్మ, రంజాన్ రమేష్, రఘునందన్‌రెడ్డి, బిఎన్‌రెడ్డి. తూర్పు నూరి బాబు, చింతల వెంకట్‌రెడ్డి, విగ్నేశ్వర్, అగ్రిటెక్ కంపెనీ ప్రతినిధి ఎడి.కుమార్, కెజిఎన్ అగ్రిటెక్ యజమాని మోయినోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం

<u>నడిగూడెం,మే19,ప్రభాతవార్త :</u>

మండలంలోని రత్నవరం గ్రామంలో హరిహర క్షేత్రంలో ఆదివారం బ్రహ్మోత్స వాలను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గణపతి పూజ, మండపా రాధన, పంచామృతాలతో శ్రీసీతారామచంద్రస్వామి వారికి అభిషేకాలు చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి అబిషేకాల్లో పాల్గొన్నారు. భగవంతుని కృపకుపాత్రులయ్యారు. ఈ నెల 21 వరకు బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వమించేందుకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పూజా కార్యక్రమాలు ఎంతో నిష్టతో చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

<u>బీబీనగర్, మే 19 ప్రభాతవార్త</u>

బీబీనరగ్ మండలం జైనపల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ శాశ్వత చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా, ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బెజ్జంకి నరేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి భూపాల్‌రెడ్డి, సభ్యులుగా నక్కిర్తి గణేస్; రామిడి సుమంత్‌రెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గొట్టిముక్కల గోపాల్‌చారి, కడారి జగదీష్, తంతరపల్లి బాలక్రిష్ణ, మొరిగాడి బాలనర్సింహా, బత్తుల బాలక్రిష్ణ, దొడ్డి మహేష్, గంగరి మహేష్, మైలారం మహేష్, నక్కిర్తి రమేష్, మురళి, మంగ



రవీందర్, ఎలిజర్ల వెంకటేశం, ఆకారం బ్రహ్మాచారి, ఎలిజర్ల శివరామకృష్ణ, సల్ల శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచు తంతరపల్లి అంజయ్యగౌడ్, నాయకులు కోమటిరెడ్డి మహిపాల్‌రెడ్డి, మొరిగాడి చంద్రమౌళిగౌడ్, నక్కిర్తి రాంచందర్, సోమ్ శ్రీనివాస్, దూడల మధుగౌడ్,రమేష్, అమరేందర్‌రెడ్డి, హరీష్, నర్సింహా తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థులు సమ్మేళనం

<u>నడిగూడెం,మే19,ప్రభాతవార్త :</u>



స్థానిక కొల్లుపాపయ్య చౌదరి ఉన్నత పాఠశాలలో 1991 -1992 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులైన యాదగిరిరావు, రంగాచారి, నారాయణరావు, జీడీకల్ రవి, సైదులు, లక్ష్మీనారాయణ, బాబురావులను ఘనంగా సన్మానించారు. గురువులు చక్కటి విద్యాబోదన చేయడం ద్వారానే ఉన్నత స్థాయికి ఎదిగామని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అన్నారు. పాఠశాలకు రెండు బీర్వాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాము, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, జబ్బార్, రమ, శ్రీలక్ష్మీ, నాగేశ్వరరావు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధన కోసం పాటుపడాలి

**చౌటుప్పల్, మే 19 ప్రభాతవార్త** అమరుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, మండల కార్యదర్శి గంగదేవి సైదులు అన్నారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, గోశిక కరుణాకర్, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్, రమేష్, ఎర్ర ఊశయ్య, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, యుగేందర్‌రెడ్డి, ఆదిమూలాం నందీశ్వర్, బొజ్జ బాలయ్య, గుణమోని రాములు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మకంటి కృష్ణ, ఎ.నర్సిరెడ్డి, మదార్ తదితరులున్నారు.



## మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు

<u>బీబీనగర్, మే 19 ప్రభాతవార్త</u>



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన బట్టీల జంగయ్య తల్లి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక అవసరాల దృష్ట్యా మానవ తాదృక్పదంతో 2004-05 సం.రం తోటి స్నేహితులైన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం జంగయ్య కుటుంబాన్ని పరమార్శించి సమకూర్చిన రూ.20 వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల మహేందర్, దేశం భానుప్రకాష్, ఎరుకల రవిగౌడ్, కొప్పుల మహిపాల్‌రెడ్డి, మొరిగాడి సురేష్‌గౌడ్, బర్మా గణేష్, లక్ష్మణ్ తదితరులున్నారు.

## బిసి కుల గణన వెంటనే చేపట్టాలి : డా॥శివప్రసాద్



**చౌటుప్పల్, మే 19 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో కుల గణణ చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు డా॥శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కుల గణన చేపట్టిన తర్వాత వచ్చిన రిజర్వేషన్ల ప్రకారం బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. శిసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేసి బిసిలకు సముచిత స్థానం కల్పించాలన్నారు.

## సుందరయ్య జీవితం ఆదర్శనీయం

**మోతే,19మే,ప్రభాతవార్త:**

పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శం,ఆచరణీయం,స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.ఆదివారం మోతే మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్రభాగాన నిలిచారన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య తనకు వాటాగా వచ్చిన వందలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు.సిపిఎం పార్టీలో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు.ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, సిపిఎం మండల కమిటి సభ్యులు గుంటగాని ఎసు, కిన్నెర పోతయ్య,చర్లపల్లి మల్లయ్య కక్కిరేణి సత్యనారాయణ,దోసపాటి శ్రీను,ఎడమ పద్మ,నాయకులు కొండ శ్రీరాములు, గురజాల వెంకన్న, ఇంద్ల వెంకన్న,గురజాల చిన్న వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.




## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత,కేసు నమోదు

### ఎస్ఐ జూకురు సైదులు

**నూతనకల్,19మే,ప్రభాతవార్త:**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పాలేరు వాగునుండి ఇసుకను తరలిస్తున్న మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన జటంగి సౌనయ్యకు చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జూకురు సైదులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎవరూ ఇసుకను తరలించవద్దని ,తరలించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## జటంగి లింగమల్లు మృతి పార్టీకి తీరని లోటు

### ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి

**నూతనకల్,19మే,ప్రభాతవార్త:**



జటంగి లింగమల్లు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా, ఎంపిటిసి 2 పన్నాల రమా మల్లారెడ్డి లింగమల్లు భౌతికకాయానికి పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ లింగమల్లు మృతి పార్టీకి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, నాయకులు జటంగి గణేష్ యాదవ్, పూజల కోటయ్య, ఉప్పుల సతీష్,బండపల్లి సాయిలు, మురళి, వీరు,వెంకన్న, తదితరులు ఉన్నారు.

## కుల గణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**పెన్‌పహాడ్,19మే,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో గత శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో భాగంగా కులగణన చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ 35 శాతం రిజర్వేషన్లు సగానికి తగ్గించిన బిఆర్ఎస్ పార్టీకి బిసిలు గత శాసన సభ ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పారని,ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం తగు సమాధానం చెప్పి ఉంటారన్నారు. త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలు ఇతర పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కులగణన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ఆ పార్టీపై ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సమవాటాకై పోరాడక తప్పని పరిస్థితి ఎదురైందని అందుకే తక్షణమే బిసిల జనగణన చేపట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు.బిసి కుల గణన చేపడతామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ మొదలుకొని ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారని అందుకు అనుగుణంగానే బిసిలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారన్నారు.బిసిల కుల గణన జరిగితేనే ఆయా వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ అధినేత,మంత్రులు,సభ్యులు సానుకూలంగా స్పందించి కుల గణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఒకే ఈతలో రెండు దూడలు

**మోతే,19మే,ప్రభాతవార్త:**



ఒకే ఈతలో రెండు కోడె దూడలు జన్మించిన సంఘటన మండల పరిధిలోని సిరికొండ(కాశిగూడెం) గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.షేక్ బాబు అనే రైతుకు చెందిన ఆవుకు ఐదో ఈతలో రెండు కోడె దూడలు పుట్టడం జరిగింది.ఈ అరుదైన సంఘటన చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుండి ప్రజలు తరలి వచ్చారు. రైతు బాబు మాట్లాడుతూ ఆవు రెండు కోడె దూడలు ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు.ఈ ఘట్టం తన ఇంట్లో జరగడం ఎంతో అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల

### 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**నూతనకల్,19మే,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన దిండిగాల లింగరాజు ,మల్లెబోయిన కాటమయ్యలకు చెందిన నాలుగు గేదెలు విద్యుత్ ఘాతానికి గురై శనివారం మృతి చెందగా, విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం వారికి ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలను అందించారు.ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందించే ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి, వివేక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి భూరెడ్డి సంజీవరెడ్డి, మండల నాయకులు ఉప్పుల పాపయ్య, మెంచు చక్రయ్య,దరిపెల్లి వీరన్న, ఇరుగు కిరణ్ కుమార్, అనంతల శ్రీను, నూతనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,అలుమనూరు గ్రామశాఖ అధ్యక్షులు బంటు క్రాంతి,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇటికాల కుశలవ, గుండగాని సైదులు, బంటు గణేష్, కోల శివ, గోరంట్ల శ్రీను, కోల నరేష్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సుందరయ్య వర్ధంతి

**నేరేడుచర్ల మే 19 ప్రభాతవార్త**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, సిపిఎం పార్టీ నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అరిబండిభవన్‌లో ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో సిపిఎం నాయకులు కొదమగుండ్ల నగేష్, ఆనగంటి మీనయ్య, నీలారాంమూర్తి, మొగిలిచర్ల రుద్రమ్మ, పాతూరు శ్రీనివాసరావు, కొండ లింగయ్య, వెంకన్న, యేసు, ముసలయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న మృతి పట్ల నివాళులర్పించిన ఆర్‌డిఆర్

**పెన్‌పహాడ్,19మే,ప్రభాతవార్త:**



మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకన్న(55) పిడుగుపాటుతో శనివారం మృతి చెందడంతో మాజి మంత్రి ,సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదివారం ఏరియా ఆసుపత్రిలో వెంకన్న పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యానికి గురై మృతి చెందిన వెంకన్న లేని లోటు కుటుంబానికి తీరని లోటని అన్నారు.నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, నాయకులు,తదితరులు ఉన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**పెన్‌పహాడ్,19మే,ప్రభాతవార్త:**

దివంగత నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు , తెలంగాణ జన సమితి ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపిలు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,ఆయన మార్గంలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నాయకులు బెల్లంకొండ శ్రీరాములు, మాజి సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, మాజీ వార్డు నెంబర్ బచ్చలకూరి వెంకయ్య, సైదులు,గావలయ్య,పాల్గొన్నారు.



# ఆసిఫ్ నగర్ కాలువ పనులను వేగవంతం చేయాలి

శాలిగౌరారం ప్రభాతవార్త:
నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాలైన భైరవునిబండ, తక్కళ్లపహాడ్, ఆకారం, వల్లాల, పెర్కకొండారం గ్రామాలకు సాగునీరందించే ఆసిఫ్ నగర్ కాలువ పనులను వేగవంతం చేయాలని శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్‌లు కోరారు. ఆదివారం మండలంలోని తక్కళ్లపహాడ్ వద్ద జరుగుతున్న ఆసిఫ్ నహర కాలువ పనులను నాన్ ఆయకట్టు గ్రామాల రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి కందాల సమరం రెడ్డి, అన్నెబోయిన సుధాకర్‌లు పరిశీలించారు. ఎమ్మెల్యే మందుల సామెల్ ఇటీవల ఈ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరీతో పాటు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రభుత్వంతో రైతులకు నష్ట పరిహారం కూడా చెల్లించారన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ పనులలో ఎటువంటి జాప్యం చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టంగూరు మహేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,



తీరుపారి మల్లయ్య, షేక్ ఇంతియాజ్, భూపతి అంజయ్య, బండపెల్లి కొమరయ్య, చింత ధనుంజయ్, మాదారం ఎంపీటీసీ నోముల జనార్దన్, వలిశెట్టి సైదులు, నరిగే నర్సింహా, చెరుకు జానయ్య, పుల్లూరి దేవేందర్, దేవరకొండ జయరాజ్, లోకసాని రంగారెడ్డి, పాకాల సతీష్, లోడంగి మహేష్, పెరుమాండ్ల నరేష్, బొల్లికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**-నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు**

**-నేడు వాటి గురించి ప్రచారంలో మాట్లాడటం హాస్యాస్పదం**

**- గుండగాని సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు**

తుంగతుర్తి, మే 19 ప్రభాతవార్త:
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని సుధాకర్‌గౌడ్ కోరారు. ఈ సందర్భంగా సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో భాగంగా నిరుద్యోగ భృతి, జాబు క్యాలెండర్ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, పది సంవత్సరాల్లో విడుదల చేయని జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నేడు అధికారంలో లేకుండా ప్రభుత్వాన్ని మెడలు వంచి నిరుద్యోగుల పక్షాన పోరాడుతాం, ప్రశ్నించే గొంతుకగా నిలుస్తామని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల మాటలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, నిరుద్యోగ యువకుల పక్షాన యావత్ తెలంగాణ ప్రశ్నించే గొంతుకగా నిలిచిన తీన్మార్ మల్లన్నని ఎన్ని



ఇబ్బందులు ఎన్నో సార్లు అక్రమ అరెస్టులతో జైలులో పెట్టిన దేనికి లొంగక తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను క్యూ న్యూస్ ద్వారా తెలంగాణ ప్రజలకు తెలియజేస్తూ అప్పటి కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు పాత్ర పోషించిన తీన్మార్ మల్లన్న ఆదరించాలని, ఈనెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 2 తీన్మార్ మల్లన్న కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.

# సుందరయ్య ఆశయాలే ఆదర్శం

## సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మల్లేష్

మిర్యాలగూడ, మే 19 ప్రభాతవార్త



పేదల కోసం నిరంతరం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ఆదర్శంగా యువత తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ కోరారు. ఆదివారం సుందరయ్య 39వ వర్థంతి సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాలయ నుండి రాజీవ్‌చౌక్ మీదుగా ఈదులగూడెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య చేసిన పోరాటాలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జగదీష్‌చంద్ర, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరుశురాములు, శశిధర్‌రెడ్డి, పోలెబోయిన వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, అయూబ్, సీతారాములు, వినోద్‌నాయక్, సత్యనారాయణరావు, రొండి శ్రీనివాస్, సైదులు, అరుణ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్లను ఆదుకున్న వారికే మా మద్దతు

కొండమల్లేపల్లి, మే 19 ప్రభాతవార్త:
ఏ పార్టీ అయితే ప్రైవేట్ టీచర్లను ఆదుకుంటారో వారికే వరంగల్ –ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజినాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రైవేట్ టీచర్ల ఓటు బ్యాంకు దాదాపు ఒకలక్ష 60వేల వరకు ఉంటుందని, ఎమ్మెల్సీ గెలుపునకు ప్రైవేట్ టీచర్ల ఓట్లు చాలా కీలకమని ఎవరైతే మా సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తారో వారికి మా ఓటు వేసి గెలిపించుకుంటామని అన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మఠంపల్లి మే 19 ప్రభాతవార్త



మండలంలోని పెదవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకొని వివిధ ఉద్యోగాలలో, వివిధ హోదాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఆదివారం తమ గురువులతో కలిసి పాఠశాలలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని, ప్రస్తుతం ఎవరెవరు ఏ వృత్తిలో స్థిరపడ్డారనే విషయాలను తెలుసుకొని ఆనందం ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రేన్ డెడ్‌తో మాజీవార్డు సభ్యురాలు పద్మ మృతి

## -నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



మండలంలోని తోపుచర్ల గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు వల్లపుదాసుపద్మ ఆకస్మాత్తుగా బ్రేన్ డెడ్‌కు గురై కోమాలోకి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తోపుచర్ల గ్రామంలోని వల్లపు దాసు పద్మ మృతదేహంపై పూలమాల వేసి ఆమె ఆత్మకి శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి కోరారు. అనంతరం మృతురాలి భర్త గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు వల్లపుదాసు కంతయ్య యల్లమ్మ, కుటుంబ సభ్యులు వల్లపుదాసు యేసు, శంకర్, జనార్ధన్, శ్రీకాంత్, అకాష్, వినయ్, జగన్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెసన అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, తోపుచర్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్‌లు గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి, మంగ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు

వేములపల్లి ప్రభాతవార్త:



ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను ఆదివారం వేములపల్లి మండల కేంద్రంతో పాటు శెట్టిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి పార్టీ పతకాన్ని ఆవిష్కరించి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి, మాడ్గులపల్లి సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడిరెక్క రాధిక, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు పోలేబోయిన వరలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# మృత దేహానికి ఎమ్మెల్యే నివాళి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని జానకీపురం గ్రామ వానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ చింత వెంకన్న భార్య చింత కల్పన అనారోగ్యంతో మృతి చెందారు.. విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదివారం వారి నివాస స్థలానికి వెళ్లి కల్పన మృతదేహానికి నివాళులర్పించారు.. మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్ రెడ్డి, ననుబోతు సమ్మయ్య, అంబటి సమ్మయ్య, మర్రి శ్రీనివాస్, బోనాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధం

*నాగారం, మే 10, ప్రభాతవార్త:*

సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధం లాంటిదని ఉభయ తెలుగు రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషన్ మరియు సమాచార హక్కు వికాస సమితి ముఖ్య సలహాదారులు డాక్టరన వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర వనయవస్థాపక అధ్యక్షుడు యర్రమాధ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుంద రెడ్డి అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై ఏర్పాటు అవగాహన సదస్సులో ముఖ్య అతిథిళిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారదర్శకంగా పని చేసేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపుడుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం కమిషన్ను నియమించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మేలుకొని సమాచార హక్కు చట్టం అనే ఆయుధంతో తమ సమసనయలను తానే పరిష్కరించుకునేందుకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార



హక్కు వికాస సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాచం సత్యనారాయణ రాష్ట్ర కమిటీ సభునయలు ఉన్న సత్యనారాయణ జిల్లా కమిటీ మహిళా అధ్యక్షురాలు పేరాల పూలమ్మ జిల్లా కార్యదర్శి వేముల రామ్మూర్తి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల సురేందర్ రెడ్డి దండ వెంకట్ రెడ్డి పాశం యాదవ రెడ్డి మండల కార్యదర్శి కన్నెబోయిన అంజయ్య కడారు సూజాత తదితరులు పాల్గొన్నారు.

# దవాఖాణ బావి షెడ్డు కూల్చిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## అసైన్ ల్యాండ్ ఇంటి నిర్మాణ కోసం ఫర్మిషన్ ఇచ్చిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

## -ఎర్ర అఖిల్ కుమార్ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి

*తుంగతుర్తి, మే 10 ప్రభాతవార్త:*

తుంగతుర్తి పట్టణ కేంద్రంలో 60 సంతవ్స రాలకు పైబడి ఉన్న దవాఖాన బావి షెడ్డును ఒక ప్రక్క, మరొక ప్రక క్కన బావి నిర్మాణాంచులను రాత్రికి రాత్రే ధ్వంసం చేసిన వారిపై క్రిమనల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన దవాఖాన బావి ఒకప్పుడు కరువు కాటకాల్లో ఎంతో మంది కుటుంబాలకు నీళ్లు ఇచ్చిన చరిత్ర గల బావి అన్నారు. ఆ బావి పక్కన అసైన్డ్ ల్యాండ్ ఉన్నది అని తెలిపారు. ఆ భూమి చేతులు మారి మరొకరు కొనుగోలు చేశారు అన్నారు. 50 సంవత్స రాల తరువాత నేడు ఇంటి నిర్మాణం చేయదల్చిన వారి దగ్గర స్థానిక కార్యదర్శి డబ్బులకు దాసోహమై వారికి పర్మిషన్ ఇచ్చినట్లు విమర్శించారు.




దీనితో వారు భూమి కొన్నప్పుడు మాకు బాట ఉన్నది అని మాయమాటలు చెప్తూ రాత్రికి రాత్రి దవాఖానా బావి షెడ్డును, బావి అంచును జేసీబీ సహాయంతో కూల్చారు అన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య, పార్టీ జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డఇ నర్సయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కరుణాకర్, పిఓడబ్ల్యూ, నాయకులు బయ్యక్క తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో డ్రైడే నిర్వహణలో భాగంగా మొక్కలకు అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణం సమ తుల్యంగా ఉండాలన్న, వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అలాగే నర్స రీలలో మొక్కలకు ఎండ తీవ్రత దృష్ట్యా తరుచుగా నీటిని అందించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అడ్డగూడురులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా శుక్రవారం అడ్డగూడూరు పట్టణ కేంద్రంలో ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామన్న పేట సీఐ వెంకటేశ్వర్లు, కర్ణాటక, అడ్డగూడూరు, మోత్కూరు పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# తాళ్ల వెంకటేశ్వర్లు ధాత్రుత్వం

## -నిరుపేద కుటుంబానికి చేయూత

*వేములపల్లి ప్రభాతవార్త:*



మండలంలోని ఆమనగల్లు శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ధాత్రుత్వంతో నిరుపేద కుటుంబానికి చేయ ూతను అందించి, ఆసం ాకలి ్ంచడం అభినందనీయమని గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ అన్నారు. అమనగల్లు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింగోజు పార్వతమ్మ గంగాధర్ దంపతులు వృత్తి పనికి అవసరమైన పనిముట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సామాజిక వేత్త శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు స్పందించి గంగాధర్ కుటుంబం కులవృత్తి చేసుకునేందుకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్ చేతుల మీదుగా పనిముట్లను పంపిణీ చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న నిరుపేదల కుటుంబాలను ఆదుకునేందుకు దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అపద్భంధావుడిగా ముందుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. తాళ్ల వెంకటేశ్వర్లును స్పూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరు సామాజిక దృక్పథంతో ఆపదలో ఉన్న అబాగ్యులకు ఆపన్నాహస్తం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పత్తిపాటి స్వరాజ్ లక్ష్మి, కొండ వెంకన్న, చింతకాయల వీరేందర్, కోల మల్లయ్య, జోజి, నాగేష్, అజయ్, వెంకన్న, ప్రేమ్సాగర్, నర్సయ్య, శంకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నామినేషన్లు తిరస్కరణ

## ఈ నెల 13న ఉపసంహారణ

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికకు దాఖలైన నామినేషన్లను శుక్రవారం పరిశీలించారు. 69 మంది అభ్యర్థులు 117 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించగా పరిశీలనలో ఆరుగురి నామినేషన్లు తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 13న ఉపసంహారణ చేసుకోవచ్చే. మధ్యాహ్నాం మూడు గంటల వరకు ఉపసంహారణకు అవకాశం ఉంది. 63 నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. 12 జిల్లాల్లో 4.63 లక్షల ఓటర్లు నమోదయ్యారు. 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 12 జిల్లాల్లోని ఓటర్లుగా నమోదైన పట్టభద్రులు ఆయా కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నల్లగొండలో జూన్ 5న కౌంటింగ్ నిర్వహిస్తారు.

# ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## తహసీల్దార్ బక్క శ్రీనివాసులు

*మర్రిగూడ,10మే,ప్రభాతవార్త:*

ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మర్రిగూడ మండలంలోని పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం ఆయన మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిగూడ మండలంలో మొత్తం 34 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ,మొత్తం ఓటర్లు 30289 మంది ఉన్నారని,ఇందులో 14967 మంది పురుషులు, 15322 మంది స్త్రీలు ఉన్నారని తెలిపారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 6 గంటలకు వరకు జరుగుతుందని అన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్ట్ నేత పుచ్చలపల్లి సుందరయ్య

**- సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి**

నేరేడుచర్ల మే 19 ప్రభాతవార్త



ఆదర్శ కమ్యూనిస్ట్ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని హుజూర్‌నగర్ పట్టణంలో స్థానిక అమర వీరుల స్మారక భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలవేసి పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ పీడిత జన బాంధవుడు, నిరాడంబర జీవితం గడిపిన ఆదర్శ నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. భారతదేశ కమ్యూనిస్ట్ మార్కిస్ట్ పార్టీని స్థాపించిన వారిలో దక్షిణ భారతదేశం నుండి కీలకపాత్ర పోషించడంతో పాటు విద్యార్థి, యువకుడిగా ఉన్నప్పటి నుంచే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటూ భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న కుల వ్యవస్థ, వర్ణ, మత విధానాలు, అంటరానితనం, మూఢచారాలు, బాల్యవివాహాలు వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయడం కోసం కృషి చేశారన్నారు.ప్రతి ఒక్కరు విద్య అభ్యసించాలని, ప్రజా ప్రతినిధులు నీతి నిజాయితీ, నిబద్ధతతో ఉండాలని ఆ విధంగా ఆదర్శ జీవనంతో ఎంతో మందికి ఆదర్శప్రాయ జీవితంగడిపిన మహానుభావుడు అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, మండల కార్యదర్శి హుస్సేన్, మేళ్లచెరువు మండల కార్యదర్శి వట్టెపు సైదులు, నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, యోనా, చిన్న వీరమల్లు, మీసాల వీరబాబు, తురక వీరయ్య, పాశం వెంకటనారాయణ, పాశం వీరబాబు, వెంకటరెడ్డి, పర్వతాలు, వీరస్వామి, మహిళ నాయకురాలు బత్తిని అక్కమ్మ, దాసరి సుభద్ర, మిన్నమ్మ, బండి గోపి, పంగ వెంకట్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయలతో సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం

నేరేడుచర్ల మే 19 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో సుమారు రూ. కోటితో చేపట్టిన సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామంలో ప్రధాన కూడలి వద్ద రామాలయం శిధిలావస్థకు చేరడంతో మరో 3 కుంటల స్థలాన్ని కొనుగోలు చేసి రామాలయం నిర్మాణ పనులు చేపట్టారు. గ్రామస్థులు రూ.10 లక్షలు కంట్రిబ్యూషన్ చెల్లించగా దేవాదాయశాఖ రూ.40 లక్షలు మంజూరు చేసింది. గ్రామస్థులు సుమారు మరో రూ.60లక్షలు సేకరించి ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. అప్పటి శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి దేవాదాయశాఖ నిధుల నుండి మంజూరు చేయించారు. దాదాపు ఆలయ నిర్మాణ పనులు పూర్తి కా వచ్చాయి. ఇంకా ప్రహరీ గోడ నిర్మాణ పనులు నిర్మించాల్సి ఉంది. త్వరలో ఆలయంలో విగ్రహాలు ధ్వజస్థంభ ప్రతిష్ట చేపట్టడానికి ఆలయ కమిటి ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడు సుందరయ్య

హుజూర్‌నగర్‌రూరల్ మే 19 ప్రభాతవార్త



ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ మండలం గోపాలపురంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ తాను నమ్మిన సిద్దాంతాల కోసం పాటుపడుతూ, పీడిత ప్రజలకు అండగా నిలబడి పిల్లలను సైతం కనకుండా తన పర్తి జీవితాన్ని కమ్యూనిస్ట్ పార్టీకి అంకితం చేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. భారతదేశ కమ్యూనిస్ట్, మార్కిస్ట్ పార్టీని స్థాపించిన వారిలో దక్షిణ భారతదేశం నుండి కీలకపాత్ర పోషించారని, సుందరయ్య విద్యార్థిగా, యువకుడిగా ఉన్నప్పటి నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటూ భారత దేశాన్ని పట్టిపీడిస్తున్న కుల, వర్ణ వ్యవస్థ, మత విధానాలు, అంటరానితనం, మూఢాచారాలు, బాల్య వివాహాల లాంటి అనేక దురాచారాల నుండి ప్రజలను చైత్యం చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, మండల కమిటి సభ్యులు చందాల భిక్షం,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కాల్వ వెంకటేశ్వర్లు, వీరమల్ల చినసాయిలు, గుంటుపల్లి కోటేశ్వరరావు, నర్సయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సైదులు, ఆంజనేయులు, గోవిందు తదితరులున్నారు.

# హనుమజ్జయంతి విజయవంతం చేయాలి

**హనుమ జయంతి కరపత్రం ఆవిష్కరణ**

హుజూర్‌నగర్‌టౌన్ మే 19 ప్రభాతవార్త



జూన్ 1న నిర్వహించే హనుమాన్ జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయాలని హనుమాన్ జయంతి ఉత్సవ కమిటి నాయకులు కోరారు. ఆదివారం హుజూర్‌నగ్‌ర్ పట్టణంలోని గోవిందపురంలో శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో కమిటి సమావేశం నిర్వహించి అనంతరం జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమ జయంతి కమిటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రంగభట్టరాచార్యులు, కమిటి అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, సిద్ధంశెట్టి శ్రీనివాస్‌గుప్త, గౌరవ సలహాదారులు కోల నాగేశ్వరరావు, కమిటి సభ్యులు జనగపిచ్చయ్య, సిగినం ఆదినారాయణ, బండారు శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, గొర్రె వీరబాబు, పాలడుగు ధనుంజయ, రాజు, దేవరం రవీందర్‌రెడ్డి, దేవిశెట్టి వేణు,శిరంశెట్టి గోపి, బండారు నరేష్, తోకల ప్రభాకర్, బండారు మహేష్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నేరేడుచర్ల మే 19 ప్రభాతవార్త



తమిళనాడు నుంచి బతుకు దెరువు కోసం వచ్చి నేరేడుచర్లలో నివసిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గణేష్ సెటియార్ సతీమణి విజయకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.6,500లు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబం గడవక అవస్థలు పడుతున్నారని కొంత మంది ఇచ్చిన సమాచారం మేరకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సుంకరి క్రాంతికుమార్, చిలకరాజు శ్రీనివాస్, గున్‌రెడ్డి సైదిరెడ్డి, చిత్రం విశ్వనాదం, కందిబండ హరిప్రసాద్, అరిబండి కిరణ్‌కుమార్, గడ్డం సతీష్‌రెడ్డి, కొప్పు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ పరిశ్రమల కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

మేళ్లచెరువు మే 19 ప్రభాతవార్త

మండలంలోని రామాపురంలో ఆదివారం జరిగిన సిమెంట్ పరిశ్రమల కార్మిక సంఘాల సభలో సిఐటియు జిల్లా బాధ్యులు శీలం శ్రీను, వట్టెపు సైదులు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమలలో కాంట్రాక్టర్ల పరిధిలో పనిచేసే వేలాది మంది కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. కనీసం నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, కార్మిక కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలని, కార్మిక కుటుంబాలకు అన్ని విధాలా న్యాయం చేయాలని కోరారు. సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో వివిధ సిమెంట్ పరిశ్రమల కార్మిక సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకాదశి వ్రతాలు లక్ష పుష్పార్చనలు

మేళ్లచెరువు మే 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఏకాదశి సందర్భంగా వ్రతములు, లక్ష పుష్పార్చనలు, పారాయణమలు, అభిషేకములు, హారతులు, సూర్యదేవునికి సూర్య నమస్కారములు, సహస్రనామ అర్చనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరిగిరినాధుని రంగభట్టరాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో గల కోదండ రామ్ రెడ్డి పెద్దన్న పవనంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత సుందరయ్య స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ధన్యజీవి సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, పట్టణ నాయకులు గూడూరు కృష్ణారెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, దుబ్బాక జగన్, వడ్డేపల్లి యాదగిరి, ఆలీ, పొన్నమోని కృష్ణ, ఉప్పునూతల యాదగిరి పాల్గొన్నారు.




# పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

### -సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల ప్రభాతవార్త:

పోరాటం, సేవాతత్వం, త్యాగాలతో కూడిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. ఆదివారం గుండాలలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన జీవితమంతా ప్రజా సేవకే అంకితం చేసిన ధన్యజీవి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినటువంటి మహోన్నతమైన వ్యక్తిని, ఆయన జీవితం నుండి పోరాటం, సేవ, త్యాగనిరతి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రథమ భాగంలో నిలిచారని, భారత స్వాతంత్ర ఉద్యమంలో తన 17వ ఏట గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, సైమన్ కమిషన్ గో బ్యాక్ లాంటి ఉద్యమాల్లో పాల్గొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే అది మొదట మన నుండి రావాలని, తనకు తండ్రి ద్వారా సంక్రమించిన యావదాస్తిని ప్రజలకు పంచి పెట్టారని కొనియాడారు. వ్యవసాయ కూలీల కూలీ పెంపు కోసం జరిగిన పోరాటం తన ఇంటి నుంచి ప్రారంభించిన త్యాగశీలి అన్నారు. నిరంతరం కులం, మతం, ప్రాంతీయ తత్వాన్ని వీడి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడమే సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి.ఖలీల్, మహబూబ్, బాలయ్య, జ్యోతి, మల్లయ్య పాల్గొన్నారు.

# ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన ప్రత్యేక పూజలు

### -శ్రీరామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభం

### -మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, నాల్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, కటకం లక్ష్మణ్, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

## పారుపల్లి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పారుపల్లి ఉన్నత పాఠశాలలో ఆదివారం 2008-2009 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. తాము విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. విద్య నేర్పిన గురువులతో మరోసారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇదే బ్యాచ్‌కు చెందిన కడారు విజయ్ కుమార్ షీల్డ్‌లు దాతగా అందజేశారు. గురువులకు తోటి విద్యార్థులకు షీల్డ్‌ను కడారి విజయ్ అందజేశారు. చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కలిసి భోజనం చేశారు. గురువులు అయిన ధర్మ గోవర్ధన్ రెడ్డి, ఎండి.గౌస్మియా, ఐప్ప సంజీవులు, సుదర్శన్, భాస్కర్ రెడ్డి, గ్రేస్ పాలినలను సత్కరించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో 2008-2009 పూర్వ విద్యార్థులు కడారు విజయ్ కుమార్, కాలే అనూష, సౌందర్య, ఉదయభాను, శ్రీలత, సుధాకర్, శివకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో శ్రీ వాసవి అమ్మవారి జయంతి ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ వాసవి అమ్మవారి జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు ఆర్యవైశ్య మహిళలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో అమ్మవారి చిత్రపటం ముందు సామూహికంగా కుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మంగళహారతులతో భక్తి పాటలు పాడుతూ కొలిచారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మిర్యాలగూడ, మే 19 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని నవోదయ పాఠశాల 1995-96 పదవతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదోతరగతి విద్యనభ్యసించి 30 ఏళ్లు గుడుస్తున్న సందర్భంగా 95-96 బ్యాచ్‌కు చెందిన టెన్త్ విద్యార్థులు స్థానిక వైష్ణవిగ్రాండ్‌ఫంక్షన్‌హాల్లో కలుసుకున్నారు. అనంతరం సమ్మేళనంలో నాటి జ్ఞాపకాలను ఒకరితో మరొకరు గుర్తు చేసుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు. అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరే వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బిక్షపతి, వెంకటరెడ్డి,ఎ.వెంకటరెడ్డి, శివాజీ, లక్ష్మి, సత్యనారాయణలను ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బెజవాడ ప్రవీణ్‌కుమార్, ఆరిఫ్‌అలీ, ప్రభాకర్, పేలపోలుకవిత, శ్రీనివాస్, జగదీష్‌తో పాటు గౌస్‌అలీ, ఎండి జహంగీర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 1995-96 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోటకొండూరు ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుని సరదాగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి, కృపాకర్ రెడ్డి, లక్ష్మయ్య, జనార్ధన్, పూర్ణచందర్, పూర్వ విద్యార్థులు రేగు చంద్రశేఖర్, బొట్ల యాదగిరి, గాలగాని మాణిక్యం, గిరిబోయిన శ్రీశైలం, రేగు నరసింహ, మారబోయిన భాస్కర్, బుట్ల నర్సింగరావు, వంగపల్లి శ్రీనివాస్, బోడ రమణి, రాముడుగు రంజిత, కోరటికంటి శ్రీదేవి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు గాంధీ సుందరయ్య వర్ధంతి వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందర రామయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జాంగిర్ మాట్లాడుతూ.. జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ధన్యజీవి ఉచ్చలపల్లి సుందరయ్య అన్ని అన్నారు. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణలో ఆయన సాయుధ రైతాంగం పోరాటం నేతృత్వం వహించిన వ్యక్తి నిరాడంబర జీవితం త్యాగ నిరతికి ఆయనకు మారుపేరు అని అన్నారు. 15 ఏళ్ల వయసులోనే మహాత్మా గాంధీ నాయకత్వం వహించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, సిఐటియు నాయకులు గుండెబోయిన శీను, గుండబోయిన రాజు, బేతాళ శ్రీను, లాలూ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులిస్తేనే గాని పెన్ను కదలదు

**-లేదంటే అంతే సంగతులు**
**-న్యాయం మాట్లాడితే నెలజీతం రాదు**
**-జీతం చెల్లింపులో చేతివాటం చూపిస్తుంది**
**-బినామిలతో డబ్బులు వసూలు**
**-అతి తక్కువ కాలంలో కోట్లకు పడగలెత్తిన అధికారి**
**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ**
**ఎన్‌హెచ్‌ఎం అకౌంట్ అధికారి నిర్వాహకం**

*మహబూబాబాద్,మే19,ప్రభాతవార్త*

జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో అవినీతి తాండవిస్తుంది. డబ్బులిస్తేనే అక్కడ జీతం పడుతుంది. ఇవ్వకుంటే అంతే సంగతులు. గత కొన్ని నెలల నుండి తమకు జీతం పెట్టడం లేదని వైద్యఆరోగ్యశాఖలోని చిన్నచితక ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయం మాట్లాడితే వారి జీతం ఆ నెల రానట్లే. ఇలా చెప్పుకుంటూ పోతే అధికారి నిర్వాకం అంతా ఇంతా కాదు. జిల్లాలోని వైద్యశాఖ కార్యాలంయలో ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న 503మంది ఉద్యోగులకు ప్రతి నెల జీతం పెట్టాలంటే అధికారి చెతి తడపాల్సిందే. ఒక్కొ ఉద్యోగిది ఒక్కొ గాథ. గత కొన్ని రోజుల క్రితం 2023ఉద్యోగం కోసం ధరకాస్తు చేసుకోగా చేసుకున్న వారిలో సంబందిత అధికారి భర్త కూడా ధరకాస్తు చేసుకోవడంతో తనకు రాకుండా మెరిట్ ఉన్న వ్యక్తికి రావడంతో ఆ వ్యక్తి వల్లే తన భర్తకు ఉద్యోగం రాలేదనే అక్కసుతో దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ వ్యక్తి అక్టోబర్‌లో ఉద్యోగంలోకి వచ్చిన నాటి నుండి సరైన సమయానికి జీతం చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. మొదటి నెల పూర్తికాగానే జీతం పెట్టాలని అడుగగా పంపిస్తానని చెప్పి పంపించకుండా 4,5నెలలు కాలయాపన చేసింది. దీనిపై నాటి ఇంచార్జ్ డియంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. జిల్లా అధికారి కూడా నిర్లక్ష్యం చేస్తున్నారంటే ఇరువురికి మద్య లాలూచి కూదుర్చుకున్నారనే అనుమానం కూడా వ్యక్తమవుతుంది. దీంతో తాను ఏం చేయాలో తెలియక చివరకు సొంత ఖర్చులు పెట్టుకొని హైద్రాబాద్‌లోని ప్రధాన కార్యాలయానికి వెళ్లి సదరు వ్యక్తి జీతం చేయించుకున్నాడు. జీతం పడ్డాక తర్వాతి నెల నుండి మళ్లీ అదే పునరావృతం అవుతుంది. ఇదేంటని మళ్లీ అడుగగా నిర్లక్ష్యంగా సమాదానం చెబుతుంది. తోటి ఉద్యోగులతో రాయబారం చేయిస్తే సదరు వ్యక్తి డబ్బులిస్తేనే జీతం సమయానికి పడుతుందని లేదంటే అదేగతి పడుతుందని నిర్లక్ష్యంగా సమాదానం వస్తుంది.

**-మరో ఉద్యోగి గాథ:** మహిళ ఉద్యోగి సంబందిత అధికారికి చిన్నచిన్న పొరపచ్చులు రావడంతో ఆ నెల జీతం రాకుండా చేసింది. తోటి ఉద్యోగులకు జీతాలు రాగానే తనకు రాలేదని సంబందిత అధి కారిని అడుగగా మర్చి పోయాను తొందరేముంది వస్తది వచ్చినప్పుడు తీసుకో అని సమాదానం ఇచ్చింది. నా ముందు, వెనుక వారికి జీతం వస్తది మద్యలో నాది ఎలా మర్చిపోతారని ప్రశ్నించగా నేను అలాగే చేస్తా నువు ఏం చేస్తావో చేసుకో అని బహటంగానే చెబుతుంది. అధికారి చేసే పని కూడా మరో ఉద్యోగికి జీతాలు చేయమని అప్పగించి తాను కాలయాపన చేస్తూ ఉద్యోగం చేస్తుంది. సదరు ఉద్యోగి తన పని చేసుకోకుండా జీతాలు చేసేవాడు. కొన్ని సమయాల్లో తన పనికి సమయం సరిపోవడం లేదని అనడంతో నీకు కూడా గర్వం పెరిగింది ఎలా తగ్గించాలో తగ్గిస్తా అంటూ అతనిపై దురుసుగా ప్రవర్తించిందని ఆరోపించారు. అదేవిధంగా తన భర్త పేరు మీద ఆర్‌బిఎస్‌కె వాహనాన్ని తీసుకొని ఆలనకు ఎంగేజ్‌లో పెట్టి అట్టి వాహనాన్ని తిప్పకుండా బిల్లుమాత్రం చేయించుకుంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా ఆర్‌బిఎస్‌కె లో అధికారి బందువుల వాహనాలు కుడా పెట్టించినట్లు ఆరోపనలు ఉన్నాయి. ఇంతా జరుగుతున్నా తనను ప్రశ్నించే అధికారి లేకపోవడంతో తాను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వైద్యఆరోగ్యశాఖకే మచ్చ తీసుకొస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. మహిళ ఉద్యోగులు మెటర్నిరీ లీవు తీసుకున్న సమయంలో జీతం చేయించుకోవాలంటే కొంతమంది మహిళల వద్ద చేయిచాపుతుందని చెబుతున్నారు. కేవలం ఉద్యోగం మీద ఆధారపడి జీవిస్తున్న సామాన్య ఉద్యోగులు తమ నెల జీతంలో కొంత ఇక్కడే పెట్టాల్సి వస్తుందని తమ కుటుంబ పోషణ కష్టమవుతుందని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారి ఉద్యోగంలో చేరి కేవలం కొన్నాళ్లే అవుతున్నా ఆస్తులు మాత్రం విపరీతంగా పెరిగిపోయాయని పలువురు చర్చించుకుంటున్నారు.



**-డియంహెచ్‌వో కళావతిబాయి వివరణ:**

ఇటీవల నూతనంగా జిల్లాకు వచ్చానని ఇట్టి విషయం నా వద్దకు రాలేదని తెలిపారు. ఇట్టి విషయంపై విచారణ చేపట్టి సదరు అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# మేడారం దేవస్థానం భూమి కబ్జా

**-వరంగల్ సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న ఆవరణలో భవనం నిర్మాణం**
**-దేవస్థానం కమీషనర్, డిప్యూటీ కమీషనర్ ఆదేశ పత్రాలను తారుమారు చేశారనే పూజారుల ఆరోపణ**
**-మేడారంలో ఆందోళనకు దిగుతామని పూజారులు హెచ్చరిక**
**-ఆలయ ఆవరణలో సంఘం ప్రెసిడెంట్ సిద్దబోయిన జగారావు ఆధ్వర్యంలో సమావేశం**

*మేడారం, ప్రభాతవార్త :*

దేవస్థానానికి పూజలు చేస్తున్న పూజారుల విశ్రాంతి కోసం కేటాయించిన భూమిని ఆక్రమించడం విమర్శలకు తావిస్తుంది. కొంత కాలం క్రితం పూజారులకు ప్రభుత్వం దేవాదాయ శాఖ ద్వారా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశ పత్రాలను భద్రకాళి దేవస్థానం అధికారులు తారుమారు చేసి ఆక్రమణలకు పాల్పడ్డారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయం వెలుగులోకి రావడంపై మేడారం పూజారులు నిలదీసినట్లు తెలిసింది. ఆ భూమి తమదే అనే చెప్పడం దానిలో భవనం నిర్మిస్తున్నట్లు కూడా తెలవడంపై మేడారం పూజార్ల సంఘం అంతా తమకు దేవాదాయ శాఖ కమీషనర్, డిప్యూటీ కమీషనర్ ఇచ్చిన ఆదేశ పత్రాన్ని చూపినట్లు తెలిసింది. అదేమీ కాదని, అట్టి భూమికి తమకే హక్కులు ఉన్నాయని భద్రకాళి దేవస్థానం అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లోను మేడారానికి కేటాయించిన ఆ భూమిని చెల్లించాల్సిన



డబ్బులను తాము చెల్లిస్తామని తెలిపారు. ఆదివారం రోజున ఆలయ ఆవరణలో పూజార్లంతా సమావేశం అయ్యారు. అట్టి భూమికి చెల్లించాల్సిన రూ.2కోట్లను తాము చెల్లిస్తామన్నారు. డబ్బులను తీసుకుని దేవాలయం పూజార్ల విశ్రాంతి భవనం నిర్మాణానికి కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో ఈ నెల 29 నుంచి మేడారంలోని దేవాలయ ప్రాంగణంలో నిరాహార దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం కూడా స్పందించి పూజార్ల కోసం కేటాయించిన భూమిని అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్దబోయిన మునేందర్, కొక్కెర కృష్ణ, చందా గోపాల్‌రావు, సిద్దబోయన రమేష్, సిద్దబోయిన స్వామి, సిద్ద బోయిన వసంతరావు, సిద్దబోయిన మహేష్, సిద్దబోయిన జనార్ధన్, అనిల్, సిద్దబోయిన అరుణ్‌కుమార్, చందా రఘుపతిరావు, చందా గణేష్, చందా కళ్యాణ్‌రావు, చందా కృష్ణమూర్తి, యువజన సంఘం సభ్యులు కన్నెపెల్లి, మేడారం, పూజారులు, పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

*గూడూరు, మే 19, ప్రభాతవార్త*

మండలం లోని పలు గ్రామాల్లో ఈనెల 20న విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు జరుగుతున్నందున ఆరోజు ఉదయం కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గూడూరు విద్యుత్ ఎఇ ప్రణీత్ తెలిపారు. గూడూరు సబ్‌స్టేషన్ పరిధిలోని బందాలగడ్డ లైన్‌పై నిర్వహణ పనులు జరుగుతున్నందున్న బందాలగడ్డ, మర్రిమిట్ట, తోటదస్రుతండా గ్రామా లలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, అదేవిధంగా వాయిల్ బంధం, నాయకపల్లి ఫీడర్లపై కూడా విద్యుత్‌లైన్ల నిర్వహణ పనులు ఉన్నందున ఆయా గ్రామాల్లో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, గృహ, వ్యవసాయ వినియోగదారులు గమనించి సహకరించాలని ఎఇ కోరారు.

## ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరీ డే

**- ఎయిడ్స్‌తో మరణించిన వారికి క్యాండిల్‌తో నివాళులు**

*వరంగల్ కలెక్టరేట్, మే 19, ప్రభాతవార్త :*




ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారిని గుర్త చేస్తూ వారికి క్యాండిల్స్ తో నివాళులర్పించారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సుధర్ సింగ్ ఆధ్వర్యంలో కాకతీయ మోడికల్ కాలేజ్ మెయిన్ గేటు వద్ద ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరీ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ అడిషనల్ డిఎంహెచ్వో పాల్గొని మాట్లాడుతూ...ఎయిడ్స్ ద్వారా మరణించిన వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరము మే 19న వారిని గుర్త చేస్తూ వారి ఆత్మ శాంతికి చేకూరేలా క్యాండిల్స్ తో నివాళులర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని వారి ఆత్మ శాంతికి క్యాండిల్స్ రూపంలో నివాళులర్పించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నరసింహారెడ్డి, సర్వోదయ, వర్ద్ మైగ్రేట్స్, వర్ద్ ట్రక్కర్స్, ఆర్‌డిఎంఎం, మ్యారీ, విహాన్, వై ఆర్ జి కె ఎన్జీవోస్ మొదలగువారు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*గూడూరు, మే 19, ప్రభాతవార్త*



మండలంలోని గూడూరు, పొనుగోడు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ ఆదివారం పరామర్శించారు. గూడూరు శివారు కలకత్తతండాకు చెందిన వాంకుడోతు విక్రం అనే యువకుడు మూడు రోజుల క్రితం రైలు ప్రమాదంలో మృతి చెందగా అతని ఇంటికి వెళ్లిన మురళీనాయక్ యువకుడి తల్లిదండ్రులు నీల, దేవందర్‌లతో పాటు బంధువులను పరామర్శించారు. ప్రమాద సంఘటన గురించి అడిగి తెలుసుకొని వారిని ఓదార్చారు. అదేవిధంగా మండలంలోని పొనుగోడు గ్రామంలో ఎండి దస్తగిరి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా అక్కడికి కూడా వెళ్లిన ఎమ్మెల్యే అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదిలా ఉండగా గూడూరు శివారు వడ్డెరగూడెంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే వేడుక జరుపుకుంటున్న చిన్నారులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు సన్మానం

**ములుగు, మే 19, ప్రభాతవార్త :**



ములుగు జిల్లాలో పదవ తరగతి మరియు ఇంటర్ లలో మొదటి స్థానం సాధించిన గౌడ విద్యార్థులను కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల భవన్ లో కల్లు గీత కార్మిక సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పొన్నం సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గొల్లపల్లి రాజేందర్ గౌడ్. పులి నర్సయ్య గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మెరిట్ సాధించిన 20 మంది గౌడ విద్యార్థులను అభినందించారు. ఈ కార్య క్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, రావుల రాజేశ్వర్ గౌడ్, పాలకుర్తి మధు గౌడ్, ఎలికట్టె రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నిరుద్యోగులను రెచ్చగొడుతున్న కాంగ్రెస్





**జిల్లా పట్టభద్రులారా ఆలోచించండి**

**బీఆర్ఎస్ అండగా ఉంటుంది**

**మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**

**ఆలేరు ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గం జిల్లాలోని పట్టభద్రులందరూ ఆలోచించి, మేధాశక్తితో తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని, బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రులకు అనునిత్యం అండగా ఉంటుందని, ప్రజలను రైతులను నిరుద్యోగులను సైతం రెచ్చగొట్టి విద్వేషాలను సృష్టిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఓడించాలని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఇమిడి నర్సింహారెడ్డి గార్డెన్‌లో పట్టా బద్రులు ఎన్నికల సన్నాహక సమావేశంకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తన క్యూన్యూస్ ఛానల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులను, నిరుద్యోగులను, ప్రజలను రెచ్చగొట్టే విధంగా తప్పుడు ప్రకటనలు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బధనం చేశాడని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, తన స్వలాభాల కోసం, పదవుల కోసం, ఊసరవెల్లిలా పార్టీలు మారి, రైతుబంధు అడుగుతున్న రైతులను, దళిత శ్రేణులను చెప్పుతో కొట్టండని ప్రకటనలు ఇచ్చే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేస్తారో, రాష్ట్ర ప్రజలు ప్రయోజనం కోసం రూ.లక్ష జీతాన్ని, ఉద్యోగాన్ని సైతం వదిలేసి, ప్రజాసేవే పరమవదిగా భావించి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మద్దతు నిలుస్తారో తేల్చుకునే సమయం ఆసన్నమైందని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల అభ్యర్థి రాకేష్ రెడ్డికి మద్దతు నిలుస్తారని, పట్టభద్రులు ఆలోచించి, ఓట్లు వేస్తారని, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తారని, మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. అదే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దేనని, బీఆర్ఎస్ ప్రభుత్వం కొలువులిస్తే, కాంగ్రెస్ పాలకులు మేమే ఇచ్చామని కల్లబొల్లి మాయ మాటలు చెప్తున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పి, బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యావంతుడు రాకేష్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక అవుతారని, రాకేష్ రెడ్డిని శాసన మండలికి పంపిద్దామని పిలుపునిచ్చారు. ఎన్నో ఏళ్లుగా గత కాంగ్రెస్ పార్టీ పాలకుల చేతిలో నిర్లక్ష్యానికి గురైన వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ విద్యా సంస్థల్లో పనిచేసిన సుమారు 11 కాంట్రాక్టు ఉద్యోగస్తులను, తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో పర్మినెంట్ చేసి వారిని ఆదుకున్నారని గుర్తు చేశారు. అలాగే 40 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యావంతులు, మేధావులు పట్టభద్రులు పరిగణలోకి తీసుకొని, ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుత్తకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కామ మల్లేశం, డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, లింగాల శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, డైరెక్టర్ పత్తి వెంకటేష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, మొరిగాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటాం : ప్రభుత్వ విప్



**ఆలేరు ప్రభాతవార్త:** రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫన బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి రైతు నాణ్యమైన విత్తనాలను వాడుకొని పంట దిగుబడి వచ్చే విధంగా ముందుకు వెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు రైతులను రెచ్చగొట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయదు అని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అందుకే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని, ప్రతి గ్రామానికి మొదటి విడతగా 30 నుండి 40 ఇండ్లు అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామంలోని రచ్చబండ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఇస్తామని అన్నారు. ఈ పార్లమెంట్ ఎలక్షన్‌లలో బీజేపీ వాళ్లను కచ్చితంగా ఇంట్లో కూర్చొబెడతారని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చి రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఎ.ఏజాజ్, ముద్దికొండ శ్రీకాంత్, తుంగ కుమార్, కుళ్ళ నర్సింహులు, బంద్రు జహంగీర్, పత్రె రమేష్, సందుల సురేష్, యూత్ అధ్యక్షులు ఊట్కూరి సురేష్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు సుంకరి విక్రమ్, జెట్టా సిద్ధులు, కుళ్ళ సిద్ధులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి మోదీనే మరోసారి ప్రధాని

**బీజేపి 12 ఎంపి స్థానాలు గెలుస్తోంది.**

**మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్**



**మిర్యాలగూడ, మే 19 ప్రభాతవార్త :** దేశ భద్రతతో పాటు అర్థిక అభివృద్ధిని సాధిస్తూ పదేళ్లుగా నిజాయితీతో కూడిన పాలన అందిస్తున్న బీజేపి రాష్ట్రంలో జరిగే ఎంపి ఎన్నికల్లో 12 ఎంపి స్థానాలను గెలుస్తుందని, మరోసారి మోదీ ప్రధాని అవుతారని మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పట్టభద్రల ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం మిర్యాలగూడ పట్టణలో పట్టభద్రుల అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు అధికారం ఇస్తే దుర్వినియోగం చేసిన బిఅర్ఎస్ పార్టీ ఎంపి ఎన్నికల అనంతరం గల్లంతవుతుందని, సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్కీమ్‌ల అమలు కనీస ప్రణాళిక చేయకుండా అరుమాసాల్లోనే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందన్నారు. దేశంలో ఎక్కడ చూసిన బిజెపికి అదరణ మరింత పెరిగిందన్నారు. నరేంద్రమోదీ మూడవ పర్యాయం ప్రధాని కావడం ఖాయమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి సభాధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎబిఎన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే గార్లపాటి వెంకటయ్య, అర్ఎస్ఎస్ విభాగ సంఘటన సుభాష్‌చంద్రజీ,కాటేపల్లి జనార్ధన్, రాష్ట్ర బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కనపర్తి సత్యప్రసాద్, పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రావు, రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, కరుణాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బీజేపి ప్రత్యామ్నాయం

**పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం**

**తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి వెల్లడి**



**ప్రభాతవార్త, సూర్యాపేట :** మొదటిసారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జెండా ఎగరవేస్తామని నల్లగొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో శాసనమండలి పట్టపద్రుల ఎన్నికల సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రజలను హింసిస్తున్న ప్రభుత్వ పాలకులపై కొట్లాడి ప్రభుత్వాన్ని గద్దరించే వరకు పోరాడిన వ్యక్తిని అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నా వెన్ను తట్టి నిలిచారని అన్నారు. ఇప్పుడు జరిగేది మేధావుల ఎన్నిక కాబట్టి రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ను రద్దు చేసే పార్టీ వాళ్లు వస్తున్నారు. మరోపక్క అదే పార్టీకి సపోర్ట్ చేసే పార్టీ వాళ్ళు వస్తున్నారు. తస్మాన్ జాగ్రత్త అలాంటి వాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇండియా కూటమి భారత రాజ్యాంగాన్ని, పేద ప్రజలను రక్షించే కూటమి సూర్యాపేటలో వార్ వన్ సైడ్ మాత్రమే ఉండాలని కోరారు. కేసిఆర్ మీద ప్రజల కోసం కొట్లాడితే నా కుటుంబం పైన చిత్రహింసలు గురిచేసారన్నారు. ఈ రోజు అదే పరిస్థితి కేసిఆర్ కూతురకు రాలేదా అని హెచ్చరించారు. కేసిఆర్ ఉద్యోగులకు 317 జీవో తీసుకొచ్చి భార్యా పిల్లల్ని దూరం చేశారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్‌లో గ్రూప్ -1, గ్రూప్ -2, గ్రూప్ -4, ఎస్ఎస్‌సి, ఇంజనీరింగ్ కోర్సులలో అన్నిట్లో స్కాములు జరిగాయని, 30 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్డర్ కాపీ ఇచ్చి సీట్లో కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని తొలగించి జిపిఎస్ విధానం తీసుకొస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామని తెలిపారు. పేదవాడికి కష్టం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదవాళ్ల తరపున ఉంటుందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏలు తప్పకుండా చెల్లించే విధంగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వార్ వన్ సైడ్, తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సూర్యాపేట జిల్లాలోని అన్ని ఓట్లు తీన్మార్ మల్లన్నకు పడేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పట్టభద్రుల వైపు ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం మీద ఎన్నిక అడ్డంకులు వచ్చినా కానీ, పోరాడే ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. గెలిచిన తర్వాత విజయోత్సవ ర్యాలీ మొట్టమొదట సూర్యాపేటలోనే ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, చకిలం రాజేశ్వరరావు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి సభ్యులు కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, సిపిఎం నాయకులు మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి, అంజద్ అలీ, ధరావత్ వీరన్న నాయక్, సురేష్ రావు, కాకి కృపాకర్ రెడ్డి, కేక్కిరేణి శ్రీనివాస్, దామిడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.